

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

సోమవారం 10 జూన్ 2024 11పేజీలు


# బండి సంజయ్ కుమార్ అను నేను ...

## కేంద్ర మంత్రిగా బండి ప్రమాణ స్వీకారం

- ప్రధాని మోదీ కేబినెట్లో చోటు
- సామాన్య కార్యకర్త నుండి కేంద్ర మంత్రి పదవి
- మంత్రివర్గంలో కరీంనగర్ జిల్లాకు మరోసారి ప్రాధాన్యం





**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు,బీజేపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వంలో కేంద్ర మంత్రిగా ఆదివారం ప్రమాణ స్వీకారం చేశారు.సామాన్య కార్యకర్త నుండి కేంద్ర మంత్రి పదవి చేపట్టడంలో బండి సంజయ్ శ్రమ ఎంతో ఉంది.2024 సార్వత్రిక ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంటు నుండి రెండవ సారి 2,25,209 భారీ మెజారిటీతో విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో కరీంనగర్ రికార్డు బద్దలు కొడుతూ భారీ మెజారిటీతో గెలిచారు. 2019 పార్లమెంట్ ఎన్నికల్లో మొదటి సారి ఎంపీగా గెలుపొందారు. పార్టీలో కూడా అంచెలంచెలుగా ఎదుగుతూ తెలంగాణ రాష్ట్ర పార్టీ అధ్యక్షునిగా, ప్రస్తుతం బీజేపి పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పని చేస్తున్నారు. ఈ క్రమంలో ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో విజయం సాధించి కేంద్ర మంత్రి పదవిని బండి సంజయ్ కుమార్ చేపట్టారు. 2లో..




# బండి సంజయ్ కుమార్ అను నేను...

సూర్య కరీంనగర్ ప్రతినిధి



**ప్రస్తుత బాధ్యతలు:**
కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి

**గతంలో చేపట్టిన బాధ్యతలు:**
- బాల్యం నుంచే రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ లో స్వయం సేవకుడిగా.
- అఖిల్ భారతీయ విద్యార్థి పరిషత్ లో పట్టణ కన్వీనర్, పట్టణ ఉపాధ్యక్షునిగా, రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా..
-ది కరీంనగర్ కో-ఓపరేటివ్ అర్బన్ బ్యాంక్ లో రెండు పర్యాయాలు (1994-1999బీ 1999-2003) డైరెక్టర్ గా..
-బిజెపి జాతీయ కార్యాలయం,ఢిల్లీ లో ఎన్నికల ప్రచార ఇంచార్జ్‌గా
-భారతీయ జనతా యువ మోర్చా పట్టణ ప్రధాన కార్యదర్శి, పట్టణ అధ్యక్షునిగా, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబెర్ గా, రాష్ట్ర ఉపాధ్యక్షునిగా, నేషనల్ ఎగ్జిక్యూటివ్ మెంబెర్ గా, జాతీయ కార్యదర్శిగా సేవలందిస్తూ కేరళ,తమిళనాడు ఇంచార్జి గా బాధ్యతలు చేపట్టారు.
-శ్రీ ఎల్.కె అద్వానీ చేపట్టిన సురాజ్ రథ యాత్రలో వెహికల్ ఇంచార్జి గా..
- కరీంనగర్ నగర పాలక సంస్థ గా ఏర్పడిన తర్వాత మొట్టమొదటిగా 48వ డివిజన్ నుండి బిజెపి కార్పొరేటర్ గా, రెండవసారి అదే 48వ డివిజన్ నుండి భారీ మెజారిటీ తో హ్యాట్రిక్ విజయం సాధించారు.
- వరుసగా రెండు పర్యాయాలు నగర బిజెపి అధ్యక్షునిగా.
- 2014 సాధారణ ఎన్నికల్లో కరీంనగర్ శాసనసభ బిజెపి అభ్యర్థిగా పోటీ చేసి, 52,000 వేల పై చిలుకు ఓట్లు సాధించి రెండవ స్థానంలో నిల్చున్నాడు.
-2016 లో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియామకమయ్యారు.
- 2019 ఎన్నికల్లో తిరిగి బిజెపి తరుపున కరీంనగర్ శాసనసభ నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేసి 66009 ఓట్లను సంపాదించి రెండవ స్థానంలో ఉండగా, రాష్ట్రంలో పోటీ చేసిన బిజెపి అభ్యర్థుల్లో ప్రథమ స్థానం లో నిల్చున్నారు.
- 2019 పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థిగా పోటీచేసి, టీఆరెస్ కంచుకోటను బద్దలు కొట్టి 96వేల పైచిలుకు ఓట్లతో ఘనవిజయం సాధించారు.
- 2019 ఓబీసీ వెల్ఫేర్ పార్లమెంట్ కమిటీ మెంబెర్ గా నియామకం (ఇంకా కొనసాగుతున్నారు)
-2019 అర్బన్ డెవలప్మెంట్ పార్లమెంట్ కమిటీ మెంబెర్ గా నియామకం (ఇంకా కొనసాగుతున్నారు)
- 2019 టొబాకో బోర్డు మెంబెర్ గా నియామకమై సేవలందించారు.
-2019 మైనారిటీ అఫైర్స్ స్టేట్ లెవెల్ కమిటీ మెంబెర్ గా నియామకం.
- 2020 ఎయిమ్స్ బీబీనగర్ బోర్డు మెంబెర్ గా నియామకం, (ఇంకా కొనసాగుతున్నారు)
- 2020 మార్చి 11 నుంచి 2023 జూలై 3 వరకు బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా పని చేశారు.
- 2023 జూలై 8న జాతీయ కార్యవర్గ సభ్యులుగా నియామకం.
- 29 జూలై 2023న బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి గా నియామకమయ్యారు.
- 2023 నవంబర్ లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా పోటీ చేసి, 89016 ఓట్లు సాధించి 3163 ఓట్ల తేడాతో ఓటమి
- 2024 మే లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా పోటీ చేసి 5,85,116 ఓట్లు సాధించి, 2,25,209 మెజారిటీతో రెండవ సారి ఎంపిగా గెలుపు.

**బండి సంజయ్ కుమార్ వ్యక్తిగత ప్రొఫైల్.**

పేరు: బండి సంజయ్ కుమార్
పుట్టిన తేదీ: 11-7-1971
తల్లిదండ్రులు: (కీ.శే. బండి నర్సయ్య) - శకుంతల.
మతము: హిందువు
కులము: మున్నూరుకాపు,(బి.సి-'డి')
భార్య: బండి అపర్ణ(ఎస్.బి.ఐ ఉద్యోగిని)
పిల్లలు: సాయి భగీరథ్, సాయి సుముఖ్



## హుజురాబాద్ లో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

సూర్య, హుజురాబాద్

రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ పై హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అసత్య ఆరోపణలు చేయడాన్ని నిరసిస్తూ ఆదివారం హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ నాయకులు కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ కు బూడిద లారీలకు సంబంధం ఏమిటని, ఆ లారీలలో వెళుతున్న బూడిద కోసం మంత్రి పై బురద చల్లడం కౌశిక్ రెడ్డికి తగదని అన్నారు. తెలంగాణ ఉద్యమకారుడైన మంత్రి పొన్నంపై ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఆరోపణలు చేయడం హాస్యాస్పదమని అన్నారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు హుజురాబాద్ పోలీస్ స్టేషన్ లో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొల్లూరి కిరణ్ కుమార్, సొల్లు బాబు, కొలిపాక శంకర్, సందమల్ల బాబు, నేరేళ్ళ మహేందర్ గౌడ్, పానుగంటి కిరణ్ రెడ్డి, మిడిదొడ్డి రాజు, ప్రతాప నాగరాజు, బండారి సదానందం, నాయకురాల్లు లంకదాసరి లావణ్య, యేముల పుష్పలత, జుపాక మల్లీశ్వరి, ఆలేటి సుశీల, కుర్ర శ్రీనివాస్, మిడిదొడ్డి అమర్, ఎర్ర కుమార్, ఎండి. చాంద్ పాషా, సమ్మెట సంపత్, పుల్ల రాధ, ఉడుత ప్రణయ్, కొమటి శ్రీనివాస్, కిరణ్ రెడ్డి, తొగరు భిక్షపతి, అన్వేష్, తిరుపతి, తిరుమల, విష్ణువర్ధన్, లక్ష్మీ, జుపాక సదానందం, కుర్ర శ్రీనివాస్ గౌడ్, రాఘవేంద్ర కుమార్, ఎండి. రియాజ్, రాజ్ కుమార్, వినోద్ రెడ్డి, రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేత

సూర్య, వీణవంక

వీణవంక మండలం లక్ష్మక్కపల్లి గ్రామానికి చెందిన దాసరపు శ్యామ్ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయాన్ని తెలుసుకున్న అతిథి దేవలపర్స్ అధినేత కొమ్మిడి రాకేష్ రెడ్డి తన అనుచరులను పంపించి మృతుడి కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులకు తన వంతు సహాయంగా 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రాకేష్ రెడ్డి యువ సైన్యం వ్యవస్థాపకులు సతీష్ కుమార్, మాజీ సర్పంచ్ సుజాత లక్ష్మణ్, మద్దుల ప్రశాంత్, శ్రావణ్, ప్రభుదాస్, శ్రీనివాస్, రవి, రాజిరెడ్డి, పరశురాం రెడ్డి, రామ్ చందర్, రాకేష్, వెంకటేష్, ఇసాక్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న గెలుపొందిన సందర్భంగా వేడుకలు

సూర్య కరీంనగర్ టౌన్



వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న గెలుపొందిన సందర్భంగా, కరీంనగర్ జిల్లా తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షులు అఖిల్ పాషా ఆధ్వర్యంలో స్థానిక ఇందిరా చౌక్ (గీతా భవన్) చౌరస్తాలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపే కార్యక్రమంలో కరీంనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పురుమళ్ళ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసారు .ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ అధికార ప్రతినిధి, రేకుర్తి 18 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ,బాలబద్రి శంకర్, కరీంనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళ నాయకురాలు, తీన్మార్ మల్లన్న టీం సభ్యులు పాల్గొనడం జరిగింది.

## కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

సూర్య, జమ్మికుంట



బూడిద లారీల ద్వారా వందలాది కోట్లు కుంభకోణం జరుగుతుందని, కుంభకోణంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు సంబంధం ఉందని అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను జమ్మికుంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మొలుగూరి సదయ్య ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మాట్లాడుతూ కౌశిక్ రెడ్డి ఎన్నికలలో తప్పుడు మాటలు చెప్పి కుటుంబ సభ్యులు చచ్చిపోతామని చెప్పి ఓట్లు వేయించుకొని గెలిచాడని, ఒక శాసనసభ్యునిగా ఎన్నికైన తర్వాత కూడా చేయవలసిన కర్తవ్యాన్ని మర్చిపోయి ఒక వీధి నాయకుల్లాగా మంత్రి పొన్నం ప్రభాకర్ కు సంబంధం లేని విషయం పైన అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనట్లయితే హుజురాబాద్ నియోజకవర్గంలో పాడి కౌశిక్ రెడ్డి ని తిరగనియ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సాయిని రవి, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ సజ్జు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు రాచపల్లి రమేష్, 11వ వార్డు కౌన్సిలర్ బిట్ల మోహన్, తోట స్వప్న, పొన్నగంటి రవి, బుర్ర కుమార్ గౌడ్, దొగ్గల భాస్కర్, మేకమల్ల అశోక్, కోడిగుడి మొగులయ్య, దేవేంద్ర చారి, ఏబూసి ఓదెలు, చాంద్ పాషా, రాజ కొమురయ్య, పొన్నగంటి కుమార్, పొన్నగంటి విష్ణువర్ధన్, సతీష్, రాజేశ్వరరావు పాల్గొన్నారు.

## మంత్రిగా వచ్చిన అవకాశాన్ని రాష్ట్ర అభివృద్ధి కోసం వినియోగిస్తా

- ఎంపి బండి సంజయ్ కుమార్

సూర్య కరీంనగర్ ప్రతినిధి



కేంద్ర మంత్రిగా వచ్చిన అవకాశాన్ని రాష్ట్ర ప్రగతి కోసం, కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం వినియోగిస్తానని ఎంపి బండి సంజయ్ కుమార్ అన్నారు.మంత్రిగా అవకాశవం వచ్చినందుకు ఆయన స్పందిస్తూ ఈరోజు చాలా ఆనందంగా ఉంది. నాపై నమ్మకం ఉంచి కేంద్ర మంత్రివర్గంలో చోటు కల్పించిన ప్రధానమంత్రి నరేంద్రమోదీకి, జాతీయ నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు... నాకు లభించిన మంత్రి పదవి కార్యకర్తల కృషి ఫలితమే. వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు... తెలిపారు.ముఖ్యంగా నాపై నమ్మకం ఉంచి రెండోసారి భారీ మెజారిటీతో గెలిపించిన నా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలవల్లే కేంద్ర మంత్రిగా పనిచేసే అవకాశం లభించింది. ఎప్పటికీ కరీంనగర్ ప్రజలకు రుణపడి ఉంటా. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని నేను కోరేదొక్కటే. ఎన్నికలప్పుడే రాజకీయాలు... వ్యక్తిగత ఆరోపణలు, విమర్శలను పక్కనపెట్టి రాష్ట్ర అభివృద్ధి కోసం పనిచేయాలని కోరుతున్నా. కేంద్ర మంత్రిగా రాష్ట్రాభివృద్ధి కోసం పూర్తిస్థాయిలో సహాయ సహకారాల అందించేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు.అట్లాగే తెలంగాణ ప్రజలు బీజేపీపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటాం. కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు.

## తిమ్మాపూర్ లో బీజేపీ నాయకుల సంబరాలు

సూర్య, తిమ్మాపూర్

భారత దేశ ప్రధానిగా నరేంద్ర మోదీ మూడోసారి ప్రమాణ స్వీకారం తో పాటుగా కిషన్ రెడ్డి, బండి సంజయ్ లకు కేంద్ర మంత్రి పదవులు వస్తున్న సందర్భంగా ఆదివారం కొత్తపల్లిలో బీజేపీ కార్యకర్తలు టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు.మండల శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భారత ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న మోదీ నేతృత్వం లో బండి సంజయ్ కు కేంద్ర మంత్రి పదవి రావడం చాలా గొప్ప విషయమని పేర్కొంటూ కార్యకర్తలు మిఠాయిలు పంపిణీ చేసి ఆనందం వ్యక్తం చేసారు.మండల శాఖ ప్రధాన కార్యదర్శులు కిన్నెర అనిల్, గొట్టిముక్కల తిరుపతి రెడ్డి,బీజేవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్, జిల్లా ఈసీ మెంబర్ బండి సాగర్,బొడ్డు అశోక్,పుట్ట ఓంకార్, కానుగంటి మధుకర్ రెడ్డి, రాజు, బాబు, గడ్డం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## పొన్నం ను విమర్శించే నైతిక హక్కు కౌశిక్ రెడ్డి కి లేదు

సూర్య, వీణవంక



రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ను విమర్శించే నైతిక హక్కు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి లేదని వీణవంక మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి. సాహెబ్ హుస్సేన్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ అసలు బూడిద ఎన్ని టన్నులు లారీ లో పడుతుందో మీకు అవగాహన ఉందా, 32 టన్నులు వాహనం అని చెప్పిన మీరు అదే వాహనంలో 32 టన్నులు దాటి బూడిద పడుతది అంటే మీరు నిరూపిస్తే నేను దేనికైనా సిద్ధం అని సవాల్ చేశారు. 32 టన్నులు కూడా పట్టదు దాంట్లో 70 టన్నులు ఎలా పడుతుందని వాగుతున్నావు కౌశిక్ రెడ్డి అని అన్నారు. నువ్వు చేసిన వేల కోట్ల మానేరు ఇసుక దందా ప్రజలు ఇంకా మర్చిపోలేదని, అది గమనిస్తే మంచిదని, మీరు ఇసుక అక్రమ రవాణాలో మామూళ్ళ వసూలు చేసినప్పటి సర్పంచులు, ఎంపిటీసీలు, ఎంపీపీలు జడ్పిటిసిలకు మీరు వాటాలిచ్చింది నిజం కాదా అని అన్నారు. అధిక లోడుతో ఇసుక లారీలు వెళ్లి ఈ ప్రాంతంలో రోడ్లు నాశనం అయ్యాయని, ఇది నిజం కాదా అని తెలిపారు. పదే పదే పొన్నం మీద తప్పుడు ఆరోపణలు చేస్తూనే ఉన్నారు దాని వల్ల మాకు ఒరిగేది ఏమీ లేదని అన్నారు. నువ్వు ఒక ఉద్యమ ద్రోహి, నీలాంటి వారికి అండగా ఉన్నందునే కేసీఆర్ ఓటమి కళ్ళారా చూస్తున్నావు తస్మాత్ జాగ్రత్త కౌశిక్ రెడ్డి అని హితవు పలికారు.

## గ్రామస్తుని మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసిన మాజీ సర్పంచ్

సూర్య, తిమ్మాపూర్



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మనగర్ గ్రామ పంచాయతీ లో అడివర్ల చంద్రయ్య (58) వ్యవసాయం పని చేసుకుంటూ ఎండ దెబ్బ తగలడంతో గురువారం కిందపడిపోగా హుటాహుటిన కరీంనగర్ ప్రభుత్వం హాస్పిటల్ కు కుటుంబ సభ్యులు తీసుకొని వెళ్ళినప్పటి చికిత్స పొందుతూ మృతి చెందడని తెలిపారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ జక్కని శ్రీవాణి రవీందర్, అధికారులు కోలా అన్న రెడ్డితో పాటు ప్రజలు తదితరులు సంతాపం ప్రకటించారు.

# అభాగ్యులకు అండగా జయన్న ఫౌండేషన్

**సూర్య, హుజూరాబాద్**

- సొంత ఖర్చులతో అంబులెన్స్, వాటర్ ప్లాంట్ ఏర్పాటు
- ప్రజా సేవకు ముందున్న గుడిపాటి జైపాల్ రెడ్డి- సరితలు

ఆ....దంపతులు మానవసేవయే..... మాధవ సేవగా భావించారు... అందుకే ప్రజాసేవ నే పరమావధిగా భావించి... జయన్న ఫౌండేషన్ స్థాపించి... సొంత ఖర్చులతో అంబులెన్స్, వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి ప్రజాసేవకులుగా అనిపించుకున్నారు సింగపూర్ ఎంపిటిసి సభ్యురాలు గుడిపాటి సరిత జైపాల్ రెడ్డిలు. రాజకీయం అంటేనే ఎన్నికల ముందు డబ్బు ఖర్చు పెట్టి గెలిచిన తర్వాత ఎలా సంపాదించాలనే ఆలోచన ఉన్న ఈ తరం రాజకీయ నాయకులకు భిన్నంగా నిరంతరం ప్రజలతో మమేకమవుతూ ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు ఆపదలో ఉన్న వారికి మేమున్నామంటూ అపన్నహస్తం అందిస్తూ ముందున్నారు సరిత జైపాల్ రెడ్డి దంపతులు. హుజురాబాద్ మండలం సింగాపూర్ గ్రామంలో గత ఎన్నికల్లో ఎంపీటీసీ సభ్యురాలుగా గెలిచిన గుడిపాటి సరిత, ఆమె భర్త జైపాల్ రెడ్డి లు ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండేవారు. గ్రామంలో ఎవరికి ఏ ఆపద వచ్చినా ముందుకు వచ్చి నేనున్నానంటూ వారికి తోచిన సహాయం జైపాల్ రెడ్డి దంపతులు చేసేవారు. జైపాల్ రెడ్డి హైదరాబాదులోని నిమ్స్ ఆస్పత్రిలో ప్రైవేటు కాంట్రాక్టర్ గా పని చేస్తూ హుజూరాబాద్ మండలంలో సుమారు 1500 మందికి వివిధ రకాల అపరేషన్లను ప్రభుత్వ, ప్రయివేటు ఆస్పత్రుల్లో చేయించి వారికి అండగా నిలిచారు.





**- సొంత ఖర్చుతో వాటర్ ప్లాంట్, అంబులెన్స్**

సింగాపూర్ గ్రామంలో మంచినీటి అవసరాలు తీర్చడం కోసం ఎస్సీ కాలనీలో తన సొంత ఖర్చుతో వాటర్ ప్లాంట్ కొనుగోలు చేసి ఏర్పాటు చేశారు .శుద్ధమైన నీటిని కాలనీవాసులు తాగే విధంగా చేశారు. ఇంతే కాకుండా సొంత ఖర్చుతో అంబులెన్స్ ను కొని ప్రజలు ఎవరికైనా వైద్య అవసరాల కోసం ఫోన్ చేస్తే కరీంనగర్ ,వరంగల్, హుజురాబాద్ లలోని ఆసుపత్రులకు ఉచితంగా రోగులను తీసుకెళ్తారు. హుజురాబాద్ మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే నిరుపేద విద్యార్థులకు పుస్తకాలను, యూనిఫామ్ లు, షూలు, పరీక్ష ప్యాడులు, ఇతర వస్తువులను, నిత్యావసరాల వస్తువులను పంపిణి చేశారు.కోవిడ్ సమయంలోనూ వలస కార్మికులకు ఆహారం, నిత్యావసరాల సరుకులు అందించడంతో పాటు తన సొంత గ్రామమైన సింగాపూర్లో పేదలకు నిత్యావసర సరుకులను అందజేశారు. కోవిడ్లో కరోనా బారిన పడిన చాలా మందిని హైదరాబాద్లోని ఆస్పత్రులకు తరలించి వైద్య సేవలు అందించారు. కరోనాతో చనిపోయిన వారి దాహన సంస్కారాలు నిర్వహించి మానవత్వం చాటుకున్నారు. ఏది ఏమైనా ప్రజా సేవలో ముందున్న జైపాల్ రెడ్డి దంపతులను పలువురు అభినందించారు.

## ముందస్తుగా కవ్వంపల్లి జన్మదిన వేడుకలు

**సూర్య తిమ్మాపూర్**



మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలు గత వారం రోజులుగా నియోజకవర్గం లో ఆయన అభిమానులు, కార్యకర్తలు ముందస్తుగా నిర్వహిస్తున్నారు. కరీం నగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ మాజీ సర్పంచ్ తుమ్మనపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో.. కరీంనగర్ లోని వీరబ్రహ్మేంద్ర స్వామి వృద్ధుల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని వేడుకున్నారు. అలాగే భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నుస్తులాపూర్ మాజీ సర్పంచ్ ,కాంగ్రెస్ సీనియర్ నేత తుమ్మనపల్లి శ్రీనివాసరావు,టీఎస్ఆర్ అభిమానులు.. గుంటి మధుకర్, తాళ్లపల్లి కిరణ్ గౌడ్, నిస్సార్, సందీప్ రావు, అజయ్, వరాల అనిల్, రొడ్డ అనిల్, అస్లాం , రావుల క్రిష్ణ, తదితరులు ఉన్నారు.

## నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో రామోజీ రావుకు ఘన నివాళి

**సూర్య కరీంనగర్ టౌన్**

ఈనాడు గ్రూప్ సంస్థల చైర్మన్ రామోజీ రావు కు నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ మీడియాలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన దార్శనికుడు రామోజీ రావు అని సినీ పత్రికా రంగాల్లో చెరగని ముద్ర వేశారని పేర్కొన్నారు. లక్షలాది జీవితాల్లో వెలుగులు నింపి కానరాని లోకాలకు వెళ్లిపోయారని నరేందర్ రెడ్డి అన్నారు.ఈనాడు ద్వారా ఎన్నో సమాజ హిత కార్యక్రమాలు చేపట్టి ప్రజలను జాగృతం చేసిన ఘనత రామోజీరావుది అని నరేందర్ రెడ్డి అన్నారు.తెలుగు ప్రజలు గర్వించే విధంగా హాలీవుడ్ కు తీసిపోని విధంగా రామోజీ ఫిల్మ్ సిటీ నిర్మాణం చేయడమే కాకుండా సినీ,టివి రంగాలలో వినూత్న మార్పులు తీసుకు వచ్చిన దార్శినికుడు రామోజీ అని నరేందర్ రెడ్డి కొనియాడారు.ఈ కార్యక్రమంలో బొబ్బిలి విక్టర్,కుర్ర పోచయ్య, మామిడి సత్యనారాయణ రెడ్డి,మెతుకు కాంతయ్య,ముక్క భాస్కర్,షబానా మహమ్మద్,జ్యోతి రెడ్డి,రజితా రెడ్డి,హసీనా,జిలకర రమేష్,లింగమూర్తి, శేహెన్షా,బషీర్,సతీష్ రావు,సుదర్శన్,ఆంజనేయులు,సొహెల్ పాల్గొన్నారు.





## రోడ్డు వేశారు..... మురికి కాలువల నిర్మాణం మరిచారు...??

**- భారీ వర్షాలకు ఇండ్లు నీట మునిగే అవకాశం**

**సూర్య, వీణవంక**

రోడ్డు వేసి మురికి కాలువల నిర్మాణం అధికారులు మరవడంతో భారీ వర్షానికి ఇండ్లు నీట మునిగే ప్రమాదం పొంచి ఉన్న సంఘటన వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామంలో రోడ్డుకు ఇరువైపులా మురికి నీరు కాలువల నిర్మాణం లేకుండా తారు వేయగా వర్షాకాలంలో వర్షపు నీరు ఇండ్లలోకి వస్తే ఇబ్బందులకు గురవుతామని ఆందోళన చెందుతున్నారు. వర్షం పడితే రోడ్డుపై పడ్డ వర్షపు నీరు, మురికి నీరు కాలువల నిర్మాణం లేక ఇంట్లోకి చేరుతుంది. పలుమార్లు అధికారులకు మొరపెట్టుకున్న గాని ఫలితం లేకుండా పోయింది. దీంతో కాంట్రాక్టర్ నిర్లక్ష్యమా...?? లేక అధికారుల నిర్లక్ష్యమా...?? అంటూ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు కానీ ప్రజా ప్రతినిధులు గాని చొరవ తీసుకుని వెంటనే సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## పరామర్శ

**సూర్య కరీంనగర్ టౌన్**

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సీనియర్ అద్వకేట్ రాచకొండ ప్రభాకర్ తల్లి ఇటీవల అనారోగ్యంతో మరణించగా టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేనేని రోహిత్ రావు కరీంనగర్లోని వారి నివాసానికి వెళ్లి రాచకొండ ప్రభాకర్ ని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలపడం జరిగింది.



## ఆవగింజంత అవినీతి మచ్చలేని నాయకుడు మంత్రి పొన్నం ప్రభాకర్

**- కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ఆవగింజంత అవినీతి మచ్చలేని నాయకుడు మంత్రి పొన్నం ప్రభాకర్ అని కరీంనగర్ పార్ల మెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు అన్నారు. నిన్నటి రోజున హుజు రాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్ పైన అవాకులు, చివాకులు పేలుస్తూ లేని పోనీ అవినీతి ఆరోపణలు చేయడం జరిగింది.దీనిపై ఆయన స్పందిస్తూ పాడి కౌశిక్ రెడ్డి తెలుసుకోవాల్సిన విషయం ఏమిటంటే పొన్నం ప్రభాకర్ రాజకీయ జీవితంలో ఎన్నడు కూడా ఆవగింజంత అవినీతి చేయని వ్యక్తి...అవినీతి మరక మచ్చలేని నాయకుడు... పార్లమెంట్ మెంబర్ గా ఉత్తమ పార్లమెంట్ సభ్యులుగా, మార్కఫెడ్ చైర్మన్ గా పదవులు అనుభవించి నప్పటికీ ఎన్నడు కూడా అవినీతి మచ్చ మరక లేని నాయకుడు అని అన్నారు. ఏదో విధంగా లేనిపోని ఆరోపణలు చేసి ఇబ్బంది పెడదామని చూసి వీధి రౌడీలుగా వ్యవహరిస్తున్న బీఆర్ఎస్ గుండాలను తీసుకొని రోడ్డుపైన వెళుతున్న లారీ లను ఆపి లారీలల్ల ఓవర్ లోడ్ ఉందని అదేదో పొన్నం ప్రభాకర్ కి సంబంధం ఉందని మీడియాలో పెద్దగా ప్రతిభంబి ంచేలా చేయడం అత్యంత దురదృష్టకరం అని అన్నారు. లారీల లో ఓవర్ లోడ్ జరుగుతుంటే అధికారులు తగిన విధంగా వాళ్ల దృష్టికి వచ్చినప్పుడు వాహనాలను సీజ్ చేస్తారు. అధికారుల దృష్టికి రాజకీయ నాయకులు కానీ, ప్రజల గాని తీసుకొస్తే అధికారులు అప్రమత్తమై తగిన చర్యలు తీసుకు ంటారు. ఇంత మాత్రం దానికి కౌశిక్ రెడ్డి వీధి రౌడీల వీధిలో నాట్యం చేస్తూ మీడియా వాళ్లతో అవాకులు చివాకులు పేలుస్తూ కడిగిన ముత్యం సక్షీలమైన పొన్నం ప్రభాకర్ ని ఈ అవినీతిలో ఆయన చేయి ఉన్నది అన్నట్టుగా ముద్రించి మీడియాలో ప్రచురితమయ్యే విధంగా చేసి ఒక వికృత ఆనందం పొందడం విడ్డూరం అని అన్నారు. కౌశిక్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ పక్షాన,కార్యకర్తల నాయకుల ద్వారా చెబుతున్నాను ఖబర్దార్ కౌశిక్ రెడ్డి నీ నోరు అదుపులో పెట్టుకుంటే మంచిది లేకుంటే నాలుక చీరేస్తా అని హెచ్చరించారు.

## ప్రధాని మోదీ,బండి సంజయ్ కు శుభాకాంక్షలు

**సూర్య కరీంనగర్ టౌన్**



ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ శుభాకాంక్షలు తెలిపినారు. రెండవసారి బారీ మెజారిటీతో విజయం సాధించి , పార్టీలో జాతీయ ప్రధాన కార్యదర్శి బాధ్యతలు నిర్వహిస్తూ ప్రధాని మోదీ ఆశీర్వాదంతో, తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు ముద్దుబిడ్డ బండి సంజయ్ కు కేంద్రంలో క్యాబినెట్లో స్థానం కల్పించినటువంటి నరేంద్ర మోడీకి అఖిలభారత బీసీ సంక్షేమ సంఘం పక్షాన వారికి హృదయపూర్వక ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.

## బీఆర్ఎస్ కార్పొరేటర్ పార్టీ నుండి సస్పెండ్

**- మరో ఇద్దరు నాయకులు సస్పెండ్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

పార్టీ క్రమశిక్షణా రాహిత్య చర్యలో భాగంగా ఈ రోజు తేదీ 9-6-2024 రోజున కరీంనగర్ 49వ డివిజన్ కార్పొరేటర్ కమల్ జీత్ కౌర్ ని వారి భర్త బీఆర్ఎస్ నాయకులు సోహన్ సింగ్ , సుడా మాజీ అడ్వైజరీ కమిటీ సభ్యులు బీఆర్ఎస్ నాయకులు కామరపు శ్యామ్ లను బీఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ జేయడం జరిగినదనీ బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జి వి రామకృష్ణారావు ఒక ప్రకటనలో తెలిపారు.కార్పొరేటర్ కమల్ జిత్ కౌర్, సోహన్ సింగ్ వారు చేసే కార్యకలాపాలు పార్టీకి తీవ్రంగా నష్టం వాటిల్లుతున్నవి , గతంలో జిల్లా పార్టీ నుండి షోకాజ్ నోటీసు ఇచ్చినప్పటికీ వారి తీరు పార్టీ పట్ల మారలేదు.నిన్న వీరు పెట్టిన పత్రికా సమావేశం లో మాట్లాడిన తీరు , ఒక్క భాధ్యత గల స్థానంలో ఉన్న నాయకుని పట్ల మాట్లాడిన అంశాలను మరియు కరీంనగర్ ఎంపి అభ్యర్థికి డిపాజిట్ వచ్చినప్పటికీ రాలేదని పత్రిక సమావేశంలో తప్పుడు సమాచారం ఇవ్వడం వంటి అంశాలను జిల్లా పార్టీ చాల సీరియస్ గా పరిశీలించి, వారు ఉద్దేశపూర్వంగానే పార్టీకి నష్టం వాటిల్లే విధంగా వారి ప్రవర్తన ఉంది కావున ఇరువురిని పార్టీ నుండి సస్పెండ్ చేయడం జరుగుతుంది అని అన్నారు.కామారపు శ్యామ్ సుడా డైరెక్టర్ అయి ఉండి కూడా పార్టీ నుండి ఎలాంటి లబ్ది పొందలేదు అని,బీఆర్ఎస్ పార్టీ మీటింగ్ లో మాట్లాడి, పదే పదే జిల్లా అధ్యక్షుని ఆడియో రికార్డింగ్లను గ్రూపులలో పెట్టి పార్టీ యొక్క ప్రతిష్టతను దెబ్బ తీసేలా ప్రవర్తించినందుకు క్రమశిక్షణా చర్యలకు పాల్పడినందున వీరి ముగ్గురుని పార్టీ నుండి సస్పెండ్ చేయడం జరిగింది.నేటి నుండి వీరికి పార్టీ తో ఎటువంటి సంబంధం లేదని తెలిపారు.

# విజయవంతంగా గ్రూప్ 1 పరీక్ష

## - నిరంతరం పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

## - జిల్లాలో 6057 మంది పరీక్షకు హాజరు..

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రూప్ వన్ పరీక్ష ఆదివారం ఎలాంటి అవాంతరాలు లేకుండా విజయవంతంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష ఆధ్వర్యంలో పరీక్ష కేంద్రాలను అధికారులు పరీక్ష జరుగుతున్నంతసేపు సందర్శిస్తూ పర్యవేక్షించారు. జిల్లాలో గ్రూప్1 పరీక్ష రాసేందుకు 7692 మంది హాల్ టికెట్లు పొందగా వారిలో 6057 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు. 1635 మంది వివిధ కారణాలచే పరీక్షకు



హాజరు కాలేదని కలెక్టర్ తెలిపారు. జగిత్యాల జిల్లా లోని ధరూర్ లో మౌంటెన్ కార్మల్ స్కూల్, మానస, నలంద డిగ్రీ అండ్ పీజీ, ఎంఎస్సీ జూనియర్ కాలేజ్, ఆల్ ఫోర్స్ జూనియర్ కాలేజ్, ఎస్ కె ఎన్ ఆర్ బాయ్స్, ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలికల, ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీలోనే గ్రూప్ వన్ పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష ఆకస్మిక తనిఖీలు చేసి పరీక్ష నిర్వహణ ను పరిశీలించారు. గ్రూప్ 1 పరీక్ష కేంద్రాలను అదనపు కలెక్టర్ రెవిన్యూ సందర్శించారు. పోలాస, మౌంట్ కార్మెల్, జె ఎన్ టి యు, నలంద డిగ్రీ కళాశాల, మానస, సూర్య కేంద్రాలను ఆయన సందర్శించారు. వీరితో జగిత్యాల్ ఆర్డిఓ పి.మధుసూదన్, వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

## -తెలంగాణ పెన్షనర్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్

**సూర్య జగిత్యాల**

తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో జిల్లాల అసోసియేషన్ ప్రతినిధులు పెన్షనర్ల వివిధ సమస్యలను పరిష్కరించాలని శనివారం హైదంాబాద్ లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సి.ఎస్.శాంతి కుమారి , సి.ఎం.ఓ.కార్యదర్శి శేషాద్రి,ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సి ంహ ల దృష్టికి తెచ్చినట్లు తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ తెలిపారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని అసోసి యేషన్ కార్యాలయంలో ఆయన మాట్లాడారు .ప్రస్తుతం ఉద్యోగులకు ,పెన్షనర్లకు నాలుగు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయి. జూలై తర్వాత మరో డీఏ కూడా కలిస్తే ఐదవుతాయని,ఆర్థిక పరమైన అంశాలు, ఆర్థికేతర అంశాలను పరి శీలించి.. ఆర్థికేతర అంశాలను వెంటనే పరిష్కరి స్తామని ప్రభుత్వం హామీ



ఇచ్చిందన్నారు. ఆర్థిక పరమైన అంశాల్లో పెండింగ్ డీఏలు, మెడికల్ రీయింబర్స్ మెంట్ బిల్లుల సత్వర పరిష్కారం,అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో నగదు రహిత వైద్య సేవలు,పీ ఆర్.సి.ఆలస్యం అయితే మధ్యంతర భృతి పెంచడం,తదితర పెన్షనర్ల ప్రయోజన అంశాలపై సీ.ఎస్,సీ.ఎం.ఓ.లతో చర్చించామ న్నారు. అన్నీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లతామని,అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఈ.హెచ్.ఎస్.అమలు చేయక పోవడంతో పెన్షనర్స్ పలు ఆర్థిక ఇబ్బందులు పడుతు న్నారని, ఉద్యోగులు, పెన్షనర్లు చందా ఇవ్వడానికి అంగీకరించినందున వెంటనే ఈ.హెచ్.ఎస్ .అమలు చేయాలని ఆరోగ్య శాఖ మంత్రి దా మోదర రాజ నర్సింహను కోరా మన్నారు. సమా వేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్,సహాయ అధ్యక్షుడు పి.సి.హన్మంత రెడ్డి, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యక్షులు వి.ప్రకాష్ రావు,ఎం.డి. యాకూబ్,ఆర్గనైజింగ్ కా ర్య ద ర్శులు పి.ఆశోక్ రావు, సత్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు దేవేందర్ రావు నారా యణ ,సింగం గంగాధర్, సింగం భాస్కర్, జగి త్యాల యూనిట్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్, కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,కార్యదర్శి గంటేడి రాజ్ మోహన్, కోశాధికారి ఎన్.లక్ష్మీ నారాయణ, ఉపాధ్యక్షుడు ఎం.డి.సైఫోద్దీన్, మేట్ పల్లి అధ్యక్షుడు గంగా ధర్, మల్యాల అధ్యక్షుడు ఎం.డి.యాకూబ్, ధర్మపురి అధ్యక్షుడు కండ్లే గంగాధర్, జిల్లా,మండలాల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆగని గల్ఫ్ మోసాలు



## - జిల్లాలో జోరుగా ఇంటర్వ్యూలు

## - ఇంటర్వ్యూల అనుమతులపై పలు సందేహాలు

**3 సూర్య జగిత్యాల**

ఉన్న ఊరిలో ఉపాధి లేక గల్ఫ్ వలస పోదాం అనుకునే గ్రామీణ ప్రాంతాల యువతే లక్ష్యంగా జిల్లాలో పలు మ్యాన్ పవర్ కన్సల్టెన్సీలు పనిచ ేస్తున్నాయి. ఇలాంటి యువతకు గాలం వేయడం కోసం గ్రామాల్లో తమకు ఏజెంట్లను నియమి ంచుకొని వారికి ఒక్కొక్క క్లయింట్ కు ఆకర్షణ ీయమైన నజరానాలు ఇచ్చి తమ కార్య కలాపాలను విస్తరిస్తున్నారు. కన్సల్టెన్సీల నిర్వా ాకుల్లో చాలావరకు వివిధ పార్టీలకు చెందిన నాయకులమని, విలేకరులమని చెప్పుకుంటారు. అయితే వీరు రాజకీయ పార్టీలకు చేసేదేమీ ఉండదు, పెన్నుపట్టి వార్తలు రాసేది లేదు, వారి పబ్బం గడుపుకోవడానికి ఈ విధంగా వాడుతు ంటారని విమర్శలు వినిపిస్తున్నాయి. గల్ఫ్ దేశాల్లోని ఏజెంట్లు, బొంబాయి నుండి వచ్చే ఏజెంట్ల ద్వారా ఇంటర్వ్యూలు నిర్వహించి అమా యక యువత నుండి లక్షలకు లక్షలు వసూలు చేసి తర్వాత చేతులు ఎత్తేయడం జిల్లాలో పరిపాటిగా మారింది. నెలలో రెండు మూడు సార్లు ఇంటర్వ్యూల ద్వారా యువతను సెలెక్ట్ చేసి వారి వద్ద నుండి వీసా కోసం, మెడికల్ చెకప్ ల కోసం అంటూ వివిధ రకాలుగా డబ్బులు వసూలు చేస్తారు. జిల్లా కేంద్రంలోని ధర్మపురి రోడ్డు వైపు గల ఓ మ్యాన్ పవర్ కన్సల్టెన్సీలో ఆదివారం ఇంటర్వ్యూలు నిర్వహించగా గ్రామీణ ప్రాంత నిరుపేద యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కాగా ఇదే కన్సల్టెన్సీలో నిత్యం ఇంటర్వ్యూలు కొనసాగుతుంటాయని తెలిసింది. అయితే ఈ ఇంటర్వ్యూలు నిర్వహించడానికి ఎవరు అనుమతి ఇచ్చారు, ఏదైనా జరగరాని సంఘటనలు, మోసాలు జరిగితే బాధ్యులు ఎవరు అన్న సందేహాలు జిల్లాలో వ్యక్తం అవుతున్నాయి. కొన్ని కన్సల్టెన్సీల నిర్వాహకులు మీరు మెడికల్ టెస్ట్ లో అన్ ఫిట్ అయ్యారు అన్ఫిట్ అవ్వకుండా మేనేజ్ చేయడానికి అదనంగా డబ్బులు కావాలని మాయమాటలు చెప్పి డబ్బులు గుంజుతారు. కాగా జిల్లాలో ఇంటర్వ్యూలు విచ్చలవిడిగా నిర్వహిస్తున్న సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయం.

### కార్పొరేట్ స్థాయి మ్యాన్ పవర్ కన్సల్టెన్సీలు

జిల్లాలో మ్యాన్ పవర్ కన్సల్టెన్సీలు కార్పొరేట్ ఆఫీస్ ను తలపిస్తుంటాయి. అక్కడికి వచ్చే యువకులు ఆఫీస్ వాతావరణాన్ని చూస్తేనే ఎలా గైనా వీరి ద్వారానే ఉద్యోగం పొందాలనుకునే విధంగా అలంకరిస్తుంటారు. కన్సల్టెన్సీ "బాస్" ను కలవాలంటే బయట సిబ్బంది అనుమతి తప్పనిసరి. కన్సల్టెన్సీకి వచ్చే ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత కన్సల్టెన్సీ" బాస్ "కు సమాచారం ఇచ్చి వారు అనుమతిస్తేనే కలవడానికి వీలవుతుంది. కాగా కాన్సల్టెన్సీ ల నిర్వహణ చట్టభద్దంగా ఉంటే ఇన్ని జాగ్రత్తలు ఎందుకు అని పలువురు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లాలో కొనసాగుతున్న గల్ఫ్ ఇంటర్వ్యూలపై నిఘా పెట్టి అమాయక గ్రామీణ నిరుపేద యువకులు మోసపోకుండా చూడాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

# అంబేద్కర్ స్వగృహం రాజగృహను సందర్శించిన జగిత్యాల జిల్లా ఎస్సీ వెల్ఫేర్ నాయకులు

**సూర్య జగిత్యాల**



ముంబై దాదర్లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్వగృహం రాజగృహని జగిత్యాల జిల్లా ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు ఆదివారం సంద ర్శించారు ఈ సందర్భంగా వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కాయిితి శంకర్ మాట్లాడుతూ అంబేద్కర్ తన ఇల్లును లైబ్రరీగా మార్చిన ప్రపంచంలో ఏకైక వ్యక్తి అని అన్నారు. భవిష్యత్ తరాలకు రాజ్యాంగాన్ని అందించి చదువె మనిషిని మార్చేది అని నమ్మి నిరంతరం విద్యను అభ్యసించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొరియాడారు, అనంతరం అంబేద్కర్ చైత్యభూమి సమాధిని సందర్శించి నివాళులర్పించారు డిసెంబర్ 6, ఏప్రిల్ 14న ముంబైలోని అంబేద్కర్ నివాసమైన రాజ గృహను చైత్యస్థల్ సమాధిని మేధావులు, యువకులంతా సందర్శించాలని పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆయన నివాసాన్ని పర్యాటక క్షేత్రంగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు కాయితి శ్రీనివాస్, మెట్టుదాసు, ఎనుగంటి రాజేశం, ముంబైకర్లు మూల నివాసి మాల భీం రత్నం, పాల్గొన్నారు

## కొండగట్టు అంజన్న ను దర్శించుకున్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్

**సూర్య మల్యాల**



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని ఆదివారం ధర్మపురి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దర్శించు కున్నారు. ఈ సందర్భంగా ఆయనకు అలయ అధికారులు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు అంద జేశారు ఈ కార్యక్రమంలో ఏఈఓ అంజయ్య సూపరింటెండెంట్ శ్రీనివాస్ శర్మ కాంగ్రెస్ నాయకులు ముత్యాల నర్సింహారెడ్డి ఆగంతపు వంశీ ఆలయ అధికారులు పాల్గొన్నారు

## రామోజీరావుకు ఘన నివాళులు అర్పించిన జువ్వాడి కృష్ణారావు

**సూర్య -కోరుట్ల**



ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత చెరుకూరి రామోజీరావు మృతి పట్ల సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆదివారం కోరుట్ల పట్టణంలోని జువాడి భవన్ లో రామోజీరావు సంతాప సభ నిర్వహించారు .ఈ సందర్భంగా జువ్వడి కృష్ణారావు మాట్లాడుతూ పత్రికా రంగంలోనే కాకుండా సినిమా వ్యాపార రంగంలో సేవా రంగాలలో రామోజీరావు చేసిన సేవల్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ ,బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ, ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి రాజో జి సదానంద చారి, చిట్టి మిల్లి రంజిత్ గుప్తా, సోషల్ మీడియా కోఆర్డినేటర్ వాసం అజయ్ ,మల్లేష్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

## ఖరీఫ్ సాగుకు సిద్ధమవుతున్న రైతులు

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం లో ఖరీఫ్ సాగుకు రైతులు సిద్ధమవు తున్నారు. జూన్ రెండవ వారం ప్రారం భం కావడం తొ రైతులు ముఖ్యంగా మెట్ట ప్రాంతాలలో పంట సాగు చేసే భూములను దుక్కి దున్ని సిద్ధం చేస్తున్నారు. వర్షాలు కురిసిన తరువాత విత్తనాలు నాటే విధంగా వ్యవసాయ భూములను సిద్ధం చేసుకుంటున్నారు. ఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్ లొ కొడిమ్యాల మండలం లో దాదాపుగా రెండు వేల (2,000) ఎకరాల్లో రైతులు పంట సాగు చేయనున్నారు. ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం కూడా వరి సాగు ఎక్కువగ చేయనున్నారు. రైతులు వరి పంట సాగు లొ తగ్గుముఖం పట్టడం లేదు ఒక పక్క మండల వ్యవసాయ అధికారిణి పర్లపల్లి జ్యోతి రైతు వేదికలలో రైతులతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి పంట మార్పు చేయాలని అనేక సార్లు రైతులకు అవగాహన కల్పించినప్పటికి వరి సాగు పైనే రైతులు ఆసక్తి చూపుతున్నారు. రైతులు నకిలీ విత్తనాలపై జాగ్రత్త వహించాలని నకిలీ విత్తనాలను ఎవరైనా అమ్మిన ప్రోత్సహించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారిణి పర్లపల్లి జ్యోతి తెలిపారు.

# ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష ....

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష ఆదివారం జిల్లాలో ప్రశాంతంగా ముగిసింది.జిల్లాలో మొత్తం 14 పరీక్షా కేంద్రాల్లో 6098 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా, 4737 మంది విద్యార్థులు హాజరు కాగా 1361 మంది అభ్యర్థులు హాజరుకాలేదు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ పెద్దపల్లి పట్టణంలోని ట్రినిటీ, మథర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సందర్శించి పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు.ఈ



సందర్భంగా జిల్లా కలెక్టర్ పరీక్షా సెంటర్ లో హాజరైన అభ్యర్థుల బయో మెట్రిక్ హాజరు వివరాలను అడిగి తెలుసుకొని, అభ్యర్థులు ప్రశాంతంగా పరీక్షా రాసే విధంగా, సమయం తెలిసే విధంగా ప్రతి అరగంట సమయానికి బెల్, చివరి 30 నిమిషాలు ఉన్నప్పుడు అలారం బెల్ మోగే విధంగా చూడాలని తెలిపారు. పరీక్ష ముగిసిన పరీక్ష అనంతరం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన రిసెప్షన్ సెంటర్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణశ్రీ పర్యవేక్షణలో హైదరాబాదు నుండి వచ్చిన తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అధికారులకు సంబంధిత పరీక్షా మెటీరియల్ ను అందించారు.



## రామోజీరావు సేవలు చిరస్మరణీయం.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

తెలుగు పత్రికా దిగ్గజం, ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత, పద్మవిభూషణ్ గ్రహీత చెరుకూరి రామోజీరావు మరణం తీరనిలోటని కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ అన్నారు. కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రామోజీరావు మృతిపట్ల సంతాపం వ్యక్తం చేసి నివాళులర్పించారు. రామోజీ రావు చిత్రటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా వారు ప్రత్తికారంగంలో పెను మార్పులు తీసుకువచ్చి గ్రామీణ ప్రాంతానికి పత్రికను పరిచయం చేసిన గొప్ప వ్యక్తి రామోజీరావు అని కొనియాడారు.రామోజీ ఫిలిం సిటీ అనేక సంస్థలు ఏర్పాటు చేసి ఎందరో నిరుద్యోగులకు అవకాశం ఇచ్చిన గొప్ప వ్యక్తి అని పద్మ విభూషణ్ పురస్కారంలో తెలుగు రాష్ట్రాలకు వన్నెతెచ్చారని వారు గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ ,మండల పార్టీ అధ్యక్షుడు గాజనవేన సదయ్య, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య,నాయకులు రావి సదానందం, బంగారు రమేష్, మాదాసి సతీష్, గుడ్ల సంపత్, చీర ఓదేలు, నేదురు రమేష్, కాల్వ వేమారెడ్డి ,అనూస మోహన్ రెడ్డి ,సబ్బని రాజమల్లు, పోట్యాలముండయ్య, రానవేన శ్రీనివాస్, శివరామకృష్ణ,జిన్న రామచంద్రం రెడ్డి, మేడి అశోక్ గౌడ్, ఎండి రహీం, ఆషాడం సురేష్, సుధాకర్, వడ్లూరి సాగర్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా ఇంద్రకరణ్ రెడ్డి జన్మదిన వేడుకలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పులి ఇంద్రకరణ్ రెడ్డి జన్మదిన వేడుకలు పులి ఇంద్రకరణ్ రెడ్డి సైన్యం,కాంగ్రెస్ పార్టీ నాయకుల, కార్యకర్తల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.జన్మదిన వేడుకలకు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పులి ఇంద్రకరణ్ రెడ్డి హాజరై కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం పలువురు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పులి ఇంద్రకరణ్ రెడ్డిని శాలువలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పులి ఇంద్రకరణ్ రెడ్డి గత కొంతకాలంగా మండలంలో పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ మండల ప్రజల మన్ననలు పొందుతున్నారన్నారు. వారు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని రానున్న రోజుల్లో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పులి ఇంద్రకరణ్ రెడ్డి సైన్యం సభ్యులు, కాంగ్రెస్ నాయకులు డొంకెన మొగిలి, తులా మనోహర్ రావు, బంగారు రమేష్, సాధనవేన కొమురయ్య, మార కిషోర్, రానవేన శ్రీనివాస్, గుడ్ల సంపత్,రానవేన క్రాంతి, నేదురు రమేష్, కాల్వ వేమారెడ్డి, గరిగంటి ఐలయ్య, కారు పాకల రమేష్, గోపగోని శ్రీకాంత్, గీస రాజు, దొమ్మటి రాజయ్య, అనూష మోహన్ రెడ్డి, కడారి నవీన్, కర్నే రాజు, ఆవుల రాములు, అనుముల రాజిరెడ్డి, పోగుల రమేష్, గాజుల రాజు, నాయిని లింగయ్య, గరిగంటి ఐలయ్య, కుమార్, శ్రీనివాస్, సురేష్,ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉన్నారు.





## ఉత్తమ ఛాయా చిత్రానికి అవార్డు

**సూర్య ఓదెల**

మండలంలోని జీలకుంట గ్రామానికి చెందిన గ్రామీణ ఫోటోగ్రాఫర్ ఇరుకుల్ల వీరేశం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రతిష్టాత్మకమైన అవార్డు సాధించారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మాదాపూర్ లోని స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో నిర్వహించిన అఖిలభారత చిత్రకళ పోటీల్లో ఇరుకుల్ల వీరేశం తీసిన చాయ చిత్రానికి గాను తృతీయ బహుమతి గెలుచుకున్నారు. దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి 600కు పైగా చిత్రకారులు తాము తీసిన చిత్రాలను ఈ పోటీలకు పంపించ ఓదెల మండలానికి చెందిన వీరేశం తీసిన ఫోటోకు తృతీయ స్థానం దక్కింది శనివారం హైదరాబాద్ మాదాపూర్ లో నిర్వహించి కార్యక్రమంలో రాష్ట్ర సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు చేతుల మీదుగా 20 వేల రూపాయల నగదు తో పాటు, ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా వీరేశం మాట్లాడుతూ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సందర్భంగా తాము తీసిన ఛాయా చిత్రానికి తృతీయ బహుమతి రావడం సంతోషంగా ఉందన్నారు. ఆర్ట్ గ్యాలరీ డైరెక్టర్ కె లక్ష్మి ఐఏఎస్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నిర్వహించిన ఈ పోటీల్లో పాల్గొన్న కళాకారులు తీసిన 162 ఉత్తమ ఛాయా చిత్రాలు ఆర్ట్ గ్యాలరీలో ఉంచినట్టు తెలిపారు. ఈ సందర్భంగా హైదరాబాద్ ఆర్ట్ సొసైటీ అధ్యక్షులు రమణారెడ్డి, స్థానిక నాయకులు , తదితరులు వీరేశ%శీ% కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## వ్యాయామ విద్య ఉపాధ్యాయుల సమస్య పరిష్కారం పై పిఈటి ల హర్షం...

**సూర్య- పెద్దపల్లి రూరల్**

పెద్దపల్లి ఎం ఆర్ సి లో వ్యాయామ విద్య ఉపాధ్యాయుల సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ సందర్భంగా పెద్దపల్లి జిల్లా వ్యాయామ విద్యా ఉపాధ్యాయ ప్రధాన కార్యదర్శి డాక్టర్. వేల్పుల సురేందర్ మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలు ఎదురు చూస్తున్న పదోన్నతులకు మోక్షం కలగడంపై జిల్లా వ్యాయామ ఉపాధ్యాయులు సంతోషం వ్యక్త చేశారు. అదే విధంగా పి ఈ టి ల దీర్ఘకాలిక సమస్యను సాధించిన రాష్ట్ర పి ఈ టి ఏ -టీఎస్ అధ్యక్షులు రాఘవ రెడ్డి ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి కృష్ణమూర్తి గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అదే విధంగా 2017 నుండి వ్యాయామ విద్య ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న అడ్డంకులు తొలగిస్తూ విద్యాశాఖ పదోన్నతులు బదిలీలలో పి ఈ టి ల అప్ గ్రేటింగ్ సైతం చేర్పించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. గతంలో చేసిన 1849 స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ పోస్టులను కూడా ఈ షెడ్యూల్లో చేర్చడంపై ఆనందంగా ఉందన్నారు. మా సుదీర్ఘ సమస్యలను పరిష్కరించిన ప్రభుత్వ రుణపడి ఉంటామని తెలియజేశారు. ఈ సమస్యను పురస్కరించినటువంటి సీఎం రేవంత్ రెడ్డి కి విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశ్వర కి స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ దేవసేన కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.



## రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో మంథని విద్యార్థుల ప్రతిభ

**సూర్య మంథని**



ఆదివారం రోజున కరీంనగర్‌లోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో శిక్షకులు కావేటిసమ్మయ్య ఆధ్వర్యంలో మంథని కి చెందిన జపాన్ సిటోరియో కరాటేవిద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి బంగారు, వెండి, కాంస్య పథకాలు సాధించారు. వీరిలో బ్లాక్ బెల్ట్ విభాగంలో ఎం హాసిని బంగారు పతకం, వెండి పతకం,ఆల్ కలర్ బెల్ట్స్ విభాగంలో బండారి మణికంఠ బంగారు పతకం, బి అక్షయ కీర్తన్ కాంస్య పథకం, కొండ అశ్విని బాబు కాంక్ష పథకాలు సాధించారు. పథకాలు సాధించిన వారిని జపాన్ చిటోరియు కరాటే అధ్యక్షులు పాపయ్య , రాష్ట్ర కాయ్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్, చైర్మన్ వసంత కుమార్, గౌరు రాజిరెడ్డి, మొండయ్య, ఇన్స్ట్రక్టర్ మూగ శివాని లు అభినందించారు.

## గీత కార్మికునికి పరామర్శ

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలం లోని గురాంపల్లి గ్రామానికి చెందిన గీత కార్మికుడు పోశాల కుమారస్వామి గత బుధవారం రోజున వృత్తి రీత్యా తాట చెట్టు పై నుండి పడి పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి లో చికిత్స పందుతుండగా, పెద్దపల్లి గోపా జిల్లా అధ్యక్షులు బాలసాని వెంకటేశం గౌడ్ భాధితున్ని పరామర్శించాడు. ఈ సందర్బంగా ప్రభుత్వం ద్వారా ఎక్స్ గ్రేసియా ఇప్పించి భాధితుని కుటుంబాన్ని ఆదుకోవాలని సంబంధిత అధికారులను కోరాడు. మారేడుగొండ గౌడ సంఘం అధ్యక్షులు సిరిశెట్టి వీరేశం, కొయ్యడ బాపుగౌడ్ తదితరులు ఉన్నారు.

## అనారోగ్యం తో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ మృతి

**సూర్య, సెంటినరీ కాలనీ**



అర్జీ -3 డివిజన్ లో ఎస్ఐఎస్ఎఫ్ కాంట్రాక్ట్ సెక్యూరిటీ గార్డ్ గా విధులు నిర్వహించే భోగ రమేష్ ఆదివారం అనారోగ్యం తో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. బేగంపేట గ్రామానికి చెందిన రమేష్ గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. శనివారం అస్వస్థతకు గురి కాగా కుటుంబ సభ్యులు హైదరాబాద్ దవాఖానా కు తరలించగా అక్కడ చికిత్స పొడుతూ మృతి చెందినట్లు తెలిపారు. రమేష్ కు భార్య, కొడుకు, కూతురు ఉన్నారు. బాధిత కుటుంబాన్ని రామగిరి మండల ఐ ఎన్ టీ యూసి అధ్యక్షుడు ఉడుత శంకర్ యాదవ్, తోటి సెక్యూరిటీ గార్డ్ లు సూపర్వైజర్ కలవేణి సదానందం, కొండ్ర సంజీవ్ మోతుకూరి వెంకటేష్, శ్రీరాముల కుమార్, ఎదుల శ్రీకాంత్, కల్వ ల రాజు, కొరవేనా శ్రీకాంత్, కానిగంటి నాగరాజు, గుర్రం చంద్రశేఖర్ పరామర్శించి తమ ప్రగాఢ సంతాపం తెలిపారు.

## మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బహిష్కరణ

**సూర్య, సెంటినరీ కాలనీ**



పార్టీ లో క్రమశిక్షణ ఉల్లంఘించిన రామగిరి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దాసరి శివ కుమార్ ను పార్టీ నుంచి భాస్కరించినట్లు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేన రెడ్డి,పెద్దపల్లి పార్లమెంట్ ఇంచార్జి తిప్పరపు సంపత్, పెద్దేల్లి తేజశ్విని ప్రకాష్ ఉత్తర్వులు జారీ చేశారని జిల్లా కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు జెమిని గౌడ్, మంథని నియోజకవర్గం యూత్ అధ్యక్షుడు బర్ల శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు వారు ఆదివారం విలేకర్ల కు ఒక ప్రకటన లో ఈ విషయాన్ని వెల్లడించారు. మండల యూత్ అధ్యక్షుడిగా కొనసాగిన శివ కాంగ్రెస్ పార్టీ నియమ నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరించడం వల్ల అధిష్టానం అతన్ని సస్పెండ్ చేసినట్లు పేర్కొన్నారు. అధికార పార్టీ నీ అడ్డుపెట్టుకొని గత 5 నెలలుగా వ్యక్తిగత కక్షలతో గ్రామం లో అరాచకం చేస్తూ పార్టీ లోని పెద్ద సార్ కు తప్పుడు సమాచారం ఇస్తూ స్వంత పార్టీ లోని నాయకులను అయోమయానికి గురి చేయడం, తద్వారా బ్లాక్ మెయిల్ రాజకీయాలకు పాల్పడం శివ కుమార్ కు వెన్నతో పెట్టిన విద్య, ఇతని ఆగడాలు భరించలేక పోతున్నామని సార్ కు మొరపెట్టుకున్నారు. ప్రస్తుతం వివాహిత ను మోసం చేసిన కేసులో పోలీసులు శివకుమార్ కోసం వెతుకుతుండగా పోలీసుల కళ్లు కప్పి తప్పించుకొని తిరుగుతున్నట్లు తెలిసింది.

### పొన్నంపై నిరాధారమైన ఆరోపణలు చేస్తే

# గుడ్డలూడదీసి బడితే పూజ చేయడం ఖాయం

**- పిసిసి రాష్ట్ర కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

పాడి కౌశిక్ రెడ్డి ఓట్ల కోసం కుటుంబంతో ఆత్మహత్య చేసుకుంటా నన్న నీవు పొన్నంపై నిరాధారమైన ఆరోపణలు చేస్తే గుడ్డలూడదీసి బడితే పూజ చేయడం ఖాయమని పిసిసి రాష్ట్ర కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్ అన్నారు. పీసీసీ కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్ ఆదివారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్ పై చేసిన ఆరోపణలపై తీవ్రంగా స్పందించినారు. తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ అన్న మీద నిరాదర మైనటువంటి ఆరోపణలు చేస్తున్న మిస్టర్ పాడి కౌశిక్ నీవు తెలంగాణ ఉద్యమ ద్రోహివి తెలంగాణ ఉద్యమ కారులపై రాళ్లతో దాడి చేసిన దుర్మార్గుడివి నీవు...పొన్నం ప్రభాకర్ తెలంగాణ వీరుడు, తెలంగాణ తీసుకొచ్చిన సాధకుడు, తెలంగాణ కోసం ఢిల్లీలో పోరాడి పార్లమెంట్లో బిల్లు పెట్టి తెలంగాణ సాధించిన వీరుడు అని అన్నారు. ఎక్కడో ఎన్.టి.పి.సి కేంద్ర ప్రభుత్వం చేసిన బూడిద టెండర్ కు, దాన్ని తరలిస్తున్న లారీలకు పొన్నం ప్రభాకర్ కి ఏమిటి సంబంధం... నువ్వు వాడే భాష గత కొన్ని రోజుల కింద బిజెపి నాయకుడు చేసిన ఆరోపణలే. ...మీరు ఇద్దరు బ్లాక్ మెయిలర్స్ రాజకీయ నాయకులు అనడానికి ఇదే



నిదర్శనం అని అన్నారు. బిఆర్ఎస్ పాలనలో అవినీతి అక్రమాలకు పాల్పడ్డ నీకు దమ్ముంటే గత మీ ప్రభుత్వంలో జరిగిన అరాచకాలపై చర్చకు సిద్ధమా, గత మీ ప్రభుత్వ పాలనలో దళితులపై దాడి, ల్యాండ్ సాండ్ మైనింగ్ మాఫియా మీద విచారణకు సిద్ధమా అని డిమాండ్ చేశారు. మరొకసారి మంత్రి పొన్నం ప్రభాకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే భౌతిక దాడులకు వెనకాడబోమని తీవ్రంగా హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు వసీం ఇమ్రాన్ హరీష్ అరుణ్ తదితరులు పాల్గొన్నారు.



## గోల్డెన్ జూబ్లీ వేడుకలను జరుపుకున్న పూర్వ విద్యార్థులు

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1974 లో ఎస్.ఎస్.సి చదువుకున్న విద్యార్థులు ఆదివారం హుజురాబాద్ క్లబ్ లో గోల్డెన్ జూబ్లీ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. 1974 -76 వరకు ఇంటర్మీడియట్ చదివిన వారు తమ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరి ంచారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు మాట్లాడుతూ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కళాశాలకు ప్రిన్సిపాల్ గా ఆర్. దేశ్ ముఖ్ పనిచేసేవాడని, అంకితభావంతో, ప్రేమతో విద్యార్థులకు చదువు నేర్పించేవాడని అన్నారు. ఆనాటి తమ గురువులు తమకు విద్యతో పాటు ఎన్.సి.సి, స్కౌటు, క్రీడల్లో మంచి తర్ఫీదు ఇచ్చారని, అందువల్లనే తాము వివిధ ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థిరపడ్డామని దానికి కారణం వారి విద్యా బోధన వల్లనేనని అన్నారు. కాగా 50 సంవత్సరాల క్రితం తాము కళాశాలలో, పాఠశాలలో చదువుకున్న తీరును చేసిన చిలిపి పనులను వారు వివరిస్తూ పాత స్మృతులను నెమరు వేసుకున్నారు. అప్పటి గురువులు కారుణ్యంలోనే కాఠిన్యం ను కనపరిచేవారని, అందుకే ఇప్పటికి వారిని మర్చిపోలేకపోతున్నామని అన్నారు. సి. వీరయ్య, కిషన్ రావు, ఈదారెడ్డి, మురళీధర్ రావు, తదితరులు తమకు విద్య బోధించారని అన్నారు. మాకు అప్పటి అధ్యాపకులే మార్గదర్శకులుగా నిలిచారని, వారిని మరిచిపోలేమని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సబ్బని శివాజీ, మంచికట్ల వెంకటరాజం, మేకల రాజిరెడ్డి, పల్లెపు రవీందర్ రావు, మోకిలా రాజేం దర్, భీమోజు సదానందం, డి. ఉపేందర్, కొత్త అశోక్ రెడ్డి, గంగాధర్, వి. వెంకటేశ్వరరావు, అంగీరస రాజేంద్రప్రసాద్, కొమురవెల్లి సుధాకర్, సాదుల రవీందర్, మంచికట్ల రామ్మూర్తి, కే. కృష్ణ కుమార్, జునూతుల రంగారెడ్డి, బెల్లి రాజయ్య తదితరులు పాల్గొన్నారు. 50 సంవత్సరాల తర్వాత తాము తిరిగి కలుసుకోవడం, ఆరోగ్యంగా ఉండడం సంతోష కరమని, మరోసారి కూడా కలవడానికి ప్రయత్నిస్తామని వారన్నారు.

## మాచనపల్లిలో ఘనంగా పోచమ్మ తల్లి బోనాలు

**సూర్య, జమ్మికుంట రూరల్**

జమ్మికుంట మండలంలోని మాచనపల్లి గ్రామంలో ఘనంగా పోచమ్మ తల్లి బోనాల పండుగ వేడుకలు నిర్వహించారు. గౌడ సంఘం ఆధ్వర్యంలో ఎల్లమ్మ జాతరలో భాగంగా ఆదివారం పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. మహిళలు బోనం నెత్తిన ఎత్తుకొని డప్పు చప్పుళ్ల మధ్య మేళా తాళాలతో, పోతురాజుల విన్యాసాలతో, శివసత్తుల నాట్యాలతో, పోచమ్మ తల్లి గుడికి చేరుకొని బోనాన్ని నైవేద్యంగా సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు, గౌడ సంఘం సభ్యులు, గౌడ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి పొన్నం పై కౌశిక్ రెడ్డి ఆరోపణలు అవాస్తవం

**సూర్య, హుజురాబాద్**



రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పై హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేస్తున్నటువంటి ఆరోపణలు అవాస్తవమని టిపిసిసి ఎస్సీ సెల్ మాజీ జాయింట్ కన్వీనర్ దొంత రమేష్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ బూడిద రవాణాలో మంత్రి పొన్నం ప్రభాకర్ కు సంబంధం ఉందని, కుంభ కోణాలు జరుగుతున్నాయని కౌశిక్ రెడ్డి చేస్తున్న ఆరోపణల అసత్యమని అన్నారు. ఎన్.టి.పి.సి నుండి జాతీయ రహదారికి బూడిద రవాణా చేయడం కాంట్రాక్టర్ పని, దానికి మంత్రికి ఎలాంటి సంబంధం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో సందమల్ల బాబు, బత్తిని రవీందర్ గౌడ్, సందమల్ల నరేష్, దుబాసి బాబు, జంగా అనిల్ కుమార్, దాసరి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

**రుజువు చెయ్యకపోతే ముక్కు నేలకు రాయాలి....**

బిసి మంత్రి పొన్నం ప్రభాకర్ పై అసత్య ఆరోపణలు చేసిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వాటిని నిరూపించకపోతే హుజురాబాద్ అంబేద్కర్ వద్ద ముక్కు నేలకు రాయాలని యూత్ కాంగ్రెస్ నాయకులు తిప్పారపు సంపత్ అన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన కౌశిక్ రెడ్డి హుందాతనంగా మెదలాల్సింది పోయి మామూలు వ్యక్తి లాగా రోడ్డుపై నిలబడి లారీలను ఆపడం ఏమిటి అని, ఆధారాలు ఉంటే అధికారులకు ఫిర్యాదు చేయాలి తప్ప రోడ్డుపై వీరంగం ఏమిటని అన్నారు. అనవసర ఆరోపణలు చేస్తే కాంగ్రెస్ కార్యకర్తలు ఎవరు సహించరని, కౌశిక్ రెడ్డికి బుద్ధి చెప్తారని అన్నారు.

## నీట్ పరీక్ష పేపర్ లీకేజ్ పై విచారణ జరపాలి

**- ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రామారపు వెంకటేష్, మచ్చ రమేష్**

**సూర్య కరీంనగర్ టౌన్**




దేశవ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలలో చదవడానికి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన నీట్ పరీక్ష ఫలితాలపై అనేక అనుమానాలు వెలువడుతున్న తరుణంలో పరీక్ష నిర్వహించిన తీరుపై కేంద్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని, మే 5న పరీక్షను నిర్వహించడం జరిగింది.దాదాపు దేశవ్యాప్తంగా 24 లక్షల మంది విద్యార్థులు పరీక్షను రాశారు. ప్రకటించిన ఫలితాల్లో అనేక అవకతవకలు జరిగాయని విద్యార్థులు, విద్యార్థి తల్లిదండ్రులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.వారి అనుమానాలకు సజీవ సాక్ష్యం ఆరుగురు విద్యార్థులకు 720 మార్కులకు 720 మార్కులు రావడం మరల వారి యొక్క పరీక్ష కేంద్రం ఒకటే కావడం వలన వారి అనుమానాలకు బలాన్నిస్తుంది. కావున తక్షణమే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన ఫలితాలపై కేంద్ర ప్రభుత్వం స్పందించి పరీక్ష రాసిన మెడికల్ విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. అదేవిధంగా రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే నీట్ పరీక్షను రద్దు చేయాలనీ దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులు కేంద్ర ప్రభుత్వానికి చెప్పిన కూడా వారి మాటని పెడచెవిన పెట్టి, నిర్లక్ష్యం చేయడం ద్వారా వేలాది మంది ప్రతిభగల విద్యార్థులు మెడికల్ విద్యకు దూరమ వుతున్నారు. ప్రస్తుత విద్యాసంవత్సరం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన ఫలితాలపై, పేపర్ లీకేజీలపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జిచేతవిచారణ జరిపించాలని రామారపు వెంకటేష్, మచ్చ రమేష్ డిమాండ్ చేయడం జరిగింది.

## కేంద్రమంత్రి బండి సంజయ్ కి శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి శ్రేణులు...

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి,పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ కు కేంద్ర మంత్రివర్గంలో చోటు కల్పించడంతో కరీంనగర్ పార్లమెంటు బిజెపి ముఖ్య నాయకులు ఆదివారం ఢిల్లీలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ ని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో కరీంనగర్ పార్లమెంటు ప్రబారి మీసాల చంద్రయ్య, పార్లమెంటు కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు,మాజి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొట్టే మురళీకృష్ణ, జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి కరండ్ల మధుకర్ ఉన్నారు.

## ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా హెల్త్ క్యాంప్

**సూర్య గన్నేరువరం**



గునుకుల కొండాపూర్ లో మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదినం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యువజన సంయుక్త కార్యదర్శి అల్లూరి శ్రీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఈశ్వర హాస్పిటల్ కరీంనగర్ సహకారంతో హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ముసుకు ఉపేందర్ రెడ్డి ఎంపీపీ లింగాల మల్లారెడ్డి , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు న్యాలపట్ల కనుకయ్య తాలపల్లి శ్రీనివాస్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ తాళ్లపల్లి రవికుమార్ గౌడ్, న్యాలపట్ల లక్ష్మణ్ గౌడ్, న్యాలపట్ల రాజయ్య గౌడ్ యువజన నాయకులు లింగంపల్లి హరీష్, న్యాలపట్ల రాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైద్యశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని మామి ండ్లవాడలో ఏర్పాటు చేసిన ప్రకృతి వైద్యశాలను హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. మెరుగైన వైద్య సేవలు అందించి మంచి పేరు తీసుకొని రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు తొగరు సదానందం, ముత్యం రాజు, శ్రీనివాస్ గౌడ్, తిరుమల్ రెడ్డి, కుమారస్వామి, యాదగిరి నాయక్, రమాదేవి, సుశీల, డాక్టర్ వంశీకృష్ణ, డాక్టర్ నందితా రెడ్డి, ఇమ్రాన్, కొయ్యడ కమలాకర్ గౌడ్, శ్రీనివాస్, భరణి తదితరులు పాల్గొన్నారు.



## బిజిగిరి షరీఫ్ లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య, జమ్మికుంట రూరల్**

జమ్మికుంట మండలం బిజిగిరి షరీఫ్ గ్రామంలో 1999 - 2000 సంవత్సరం పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ ఆత్మీయ సమ్మేళనం వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చదువు నేర్పిన గురువులకు పుష్పగుచ్చాలు ఇచ్చి స్వాగతం పలికారు. ఆనాడు గురువులతో క్రమశిక్షణ విధేయతతో ఉండేవారమని, గురువులు నేర్పిన బాటలోనే నడుచుకొని ఈరోజు ఇంత ఉన్నత స్థాయికి ఎదిగి ఎందరికో ఆదర్శవంతలంమయ్యామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ఎంతో మంది ఉన్నత స్థాయిలో ఉన్నారని, ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని వివిధ రంగాలలో స్థిరపడ్డామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున్ రావు, రవీందర్, కాశీ విశ్వనాథ్, శ్రీనివాస్, పూర్వ విద్యార్థులు కిరణ్, మోకిడి దామోదర్, శ్రీనివాస్, అరుణ, సుకన్య తో పాటు 50 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## రామోజీరావు మృతి పట్ల సంతాపం

**సూర్య, హుజురాబాద్**



ఈనాడు గ్రూపు సంస్థల అధినేత రామోజీరావు మృతి పట్ల హుజురాబాద్ పేపర్ ఏజెంట్లు, పేపర్ బాయ్స్ ఆదివారం సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలతో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పేపర్ ఏజెంట్ ఎండి. తౌసిఫ్, పేపర్ బాయ్స్ గణేష్, నగేష్, సోహెల్, అభి, అఖిల్, జై , ఆసీస్, నాగరాజు, సృజన్ తదితరులు పాల్గొన్నారు.

# మూల వాగులో, గుడి చెరువులో మురికినీరు కలవకుండా చర్యలు

## -ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**సూర్య, వేములవాడ**

రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణంలోని మూల వాగులో,గుడి చెరువులో మురికినీరు కలవకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ఆదివారం వేములవాడ పట్టణంలో గంగపుత్ర సంఘం వారి అధ్వర్యంలో నిర్వహించిన గంగాభవాని తల్లి బోనాల మహోత్సవంలో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మ వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ అమ్మవారి దీవెనలతో సకాలంలో వర్షాలు పడి, చెరువులు సంవృద్ధిగా నిండి ప్రజాలంతా సంతోషంగా ఉండాలని వేడుకున్నారు. గంగమ్మ తల్లి



వద్దకు వచ్చేలా అనుబంధంగా బ్రిడ్డి నిర్మాణనికి గతంలోనే అంచనాలు రూపొందించి అధికారులకు పంపడం జరిగిందని,కానీ ఎన్నికల కోడ్ కారణంగా కొంత ఆలస్యం అయ్యిందన్నారు. త్వరలోనే బ్రిడ్డి నిర్మాణ పనులు ప్రారంభం అవుతాయన్నారు.మూల వాగులో,గుడి చెరువులో మురికి నీరు కలవకుండా చర్యలు చేపడుతున్నామన్నారు.గుడిచెరువు లోకి మురుగు నీరు చేరడం వలన చేపలకు ఆక్సిజన్ అందక చనిపోతున్నాయని,అలాగే యాత్రికులు కూడా మురుగు నీరు ద్వారా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. 16 కాలువల ద్వారా మురికి నీరు గుడి చెరువులోకి కలవకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని గత ప్రభుత్వంలో ఎన్ని సార్లు విన్నవించుకున్నా పట్టించుకున్న పాపానపోలేదన్నారు.చుక్కా మురికి నీరు గుడి చెరువులోకి, మూల వాగులోకి చేరకుండా ప్రభుత్వం త్వరలోనే పనులను ప్రారంభిసుదన్నారు.వచ్చే పండగ ఒక ఆహ్లాదకరమైన వాతావరణంలో జరిగేలా మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని ఆది శ్రీనివాస్ అన్నారు.

## పోచమ్మ బోనాల మహోత్సవంలో పాల్గొన్న ఆది

**సూర్య వేములవాడ రూరల్**



రాజన్న సిరిసిల్ల జిల్లా,వేముల వాడ రూరల్ మండలంలోని వట్టెంల గ్రామంలో ఆదివారం రెడ్డి సంఘం వారి అధ్వర్యంలో నిర్వహించిన పోచమ్మ బోనాల మహోత్సవంలో ప్రభుత్వ విప్,వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొని, అమ్మ వారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా రెడ్డి సంఘ సభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు.

## ఘనంగా పోచమ్మ, పెద్దమ్మ బోనాలు

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండలం విలాసాగర్ లో ఎస్సి కులస్తులు ఘనంగా పోచ మ్మ, పెద్దమ్మ బోనాలను నిర్వహిం చారు ఈ సందర్భంగా మహిళలు ఉపవాసంతోఉండి ఇంటికి ఒకరు నెత్తిన బోనం ఎత్తుకొని డప్పు చప్పు ళ్ళ మధ్య బైండ్ల పూజార్ల విన్యాసాల మధ్య శివసత్తులు పూనకల మధ్య పోచ మ్మ ఆలయానికి పెద్దమ్మ చేరుకొని బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్, బోనం ఎత్తుకొని ముక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ గ్రామస్తులు అందరూ సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని వర్షాలు సమృద్ధి కురిసి పాడిపంట పిల్ల పాపలు సల్లంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు

## రహదారిపై పేరుకుపోయిన చెత్త... పందుల స్వైర విహారం..

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండల కేంద్రంలోని నర్మాలకు వెళ్లే ప్రధాన రహదారిపై చెత్త వేస్తున్నారు. పారిశుధ్యం పై ప్రత్యేక చర్యలు చేపట్టకపోవడంతో చెత్త పేరుకుపోయి పందులు కుక్కలు, కోతులు స్వైర విహారం చేస్తున్నాయి. అటువైపు వెళ్లే వాహనదారులు ముక్కు మూసుకొని పోవాల్సి వస్తుందని వాపోతున్నారు. రోడ్డుకు ఇరువైపులా చెత్త పాత బట్టలు చికెన్ వ్యర్థాలు శుభకార్యాల విస్తారాకులు రోడ్డుపై పారబోస్తున్నారు. పంచాయతీ అధికారులు తొలగిస్తున్న కొంతమంది మళ్లీ వేస్తున్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## సీఎంతో ముఖాముఖికి ఎంపికైన విద్యార్థులు

### - సిఏం చేతుల మీదుగా ప్రతిభా పురస్కారం అందుకోనున్న విద్యార్థులు

**సూర్య గంభీరావుపేట**











వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్ రవీంద్ర భారతి లో విద్యాశాఖ నిర్వహించే సీఎం రేవంత్ రెడ్డితో ముఖాముఖి కార్యక్రమానికి గంభీరావుపేట మండలం లింగన్నపేట జెడ్పి హెచ్ ఎస్ పాఠశాల విద్యార్థి జి. విగ్నేష్, కొత్తపల్లి జెడ్పిహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు ఎన్ సౌజన్య, పి ప్రహర్ష, డి శివలాస్య, గుండ్ల శశాంక్ లు ఎంపికైనట్లు హెచ్ఎంలు సంటి గంగారం సుధాకర్ లు తెలిపారు. పది ఫలితాల్లో 10 జీపీఏ సాధించి విద్యార్థులు ఎంపికవడం. ముఖాముఖి అనంతరం విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు హెచ్ఎం లను సన్మానిస్తారని పేర్కొన్నారు. 10న హైదరాబాదులోని హరిహర కళాభవన్ లో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి తో పాటు రాష్ట్ర అధికారులు హెచ్ఎంలు తల్లిదండ్రులను సత్కరించి విద్యార్థులకు వందేమాతరం ప్రతిభ పురస్కారాలు అందిస్తారని పేర్కొన్నారు. గంభీరావు పేట మండలానికి చెందిన విద్యార్థులను ఉపాధ్యాయ బృందంతో పాటు గ్రామ ప్రజలు పలువురు అభినందించారు.

## మోడీ ప్రమాణోత్సవానికి నేత కార్మికుడి ఆహ్వానం

**సూర్య సిరిసిల్ల టౌన్**



దేశ ప్రధానిగా మోడీ మూడవసారి ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా సిరిసిల్ల నిరుపేద చేనేత కార్మికుడికి ఆహ్వానం అందింది.జి20 లోగోను వస్త్రం పై నేసిన వెల్ది హరిప్రసాద్ కు మోడీ ప్రమాణస్వీకారానికి ఆహ్వానం అందింది. భారతదేశ ప్రధానిగా మోడీ ఆదివారం రాత్రి ప్రమాణ స్వీకారం చేస్తుండగా సిరిసిల్ల నిరుపేద చేనేత కార్మికుడు వెల్ది హరిప్రసాద్ కు ఆహ్వానం అందింది. గతంలో వెల్ది హరిప్రసాద్ దేశ ప్రధానిని ఆకట్టుకునేలా జి20 లోగోను వస్త్రం పైనేసి అబ్బురపరచగా,ప్రతిభను గుర్తించిన దేశ ప్రధాని నరేంద్ర మోడీ తన ప్రమాణ స్వీకారానికి ఇలాంటి కళాకారులకు ఆహ్వానం అందించాలని తలంచగా వెల్ది హరిప్రసాద్ కు రాష్ట్రపతి భవన్ నుండి ఆహ్వానం అందించింది.వెంటనే స్పందించిన హరి ప్రసాద్ ఢిల్లీకి చేరుకున్నాడు.కేంద్ర ప్రభుత్వమే సకల సౌకర్యాలు కల్పిస్తూ హరిప్రసాద్ ను ఢిల్లీకి ఆహ్వానించిందని తనకు ఈ అరుదైన అవకాశం లభించడం ఆనందంగా ఉందని హరిప్రసాద్ ఆనందం వ్యక్తం చేశారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య, వేములవాడ టౌన్**



రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ పట్టణంలోని జవహర్ లాల్ నెహ్రూ హై స్కూల్ లో 2002-2003వ సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. 21 సవంవత్సరాల తర్వాత కలుసుకున్న విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని ఆనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. తమకు విద్యా బుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సత్కరించుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ నరహరిశర్మ, ఉపాధ్యాయులు జహన్మోహన్,వేణు, సూర్యప్రకాష్,రమేష్,శ్రీకాంత్, ఊర్మిళ, ఉమారాణి, విద్యార్థులు కీసరి అర్జున్, నేరెళ్ల మధు,సాగరం మహెష్, నామాల శేఖర్, బుస్స అయ్యప్ప,కనగర్తి రాజు , సాయి కృష్ణ,వంశీ,కర్ణ, మురళి, శిరీష,సాత్విక,అనూష,శ్రీనిత, స్వాతి,శ్వేత,శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

## చిత్రలేఖనంనకు జీవం పోస్తున్న స్వర్ణకారుడు

**సూర్య చందుర్తి**





అతను ఒక స్వర్ణ కారుడు, బంగారు వెండి ఆభరణాలు తయారు చేయడంలో దిట్ట కానీ అతని మనసులో ఏదో ఒక వెలితి మక్కువ కలిగిన చిత్రలేఖనం కి దూరంగా ఉన్నానని ఒక బాధ, అందుకే మళ్లీ చిత్రలేఖన వైపుకి మనసు మళ్లించాడు ఎన్నో అద్భుతమైన కళాఖండాలను గీశాడు అతడు ఎలాంటి చిత్రాన్నైనా సరే పెన్సిల్ ఆర్ట్ తో ఉన్నది ఉన్నట్టుగా గీసేస్తాడు ఆ స్వర్ణకారుడుచందుర్తి మండలం మల్యాల గ్రామానికి చెందిన దుర్శెట్టి ఆగమాచారి సరిళ దంపతుల కుమారుడు అనిల్ చిన్నతనంలో ఆర్థిక ఇబ్బందులతో చదువును మధ్యలో ఆపేశాడు అతనికి ఇష్టమైన ఫైన్ ఆర్ట్ నేర్చుకుందాం అంటే ఆర్థిక పరిస్థితి అడ్డు వచ్చింది, దాంతో తన కులవృత్తి అయిన స్వర్ణకార వృత్తిని చేపట్టి ఆర్థికంగా కుటుంబ భారాన్ని మోస్తున్నాడు. కానీ తనకి ఇష్టమైన చిత్రలేఖనన్ని వదులుకోలేక ఖాళీ సమయంలో వివిధ రకాల దేవుళ్ళ చిత్రపటాలను అలాగే రకరకాల జంతువులను అలాగే ఎవరైనా ఫోటో ఇచ్చినట్టయితే దానికి పెన్సిల్ ఆర్ట్ తో ఒరిజినల్ కు జిరాక్స్ కాపీ లాగా పెయింటింగ్ వేస్తాడు ఇతనికి ప్రభుత్వం నుండి ఏదైనా ప్రోత్సాహం లభిస్తే ఇంకా మంచి మంచి చిత్రాలు గీస్తాడని కళలు అంతరించిపోతున్న ఈ సమయంలో ఇతను చిత్రలేఖనంకు జీవం పోస్తున్నాడని గ్రామస్తులందరూ అతడిని ప్రశంసిస్తున్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య, ఇల్లంతకుంట.**



మండల కేంద్రమైన ఇల్లంత కుంట వాణినికేతన్ పాఠశాల 2003-04 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులతో కలిసి ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని వాణినికేతన్ స్కూల్ ఆవరణలో ఆదివారం జరుపుకున్నారు. 2003-04 సంవత్సరంలో 10 వతరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు 20 ఏళ్ళ తరువాత మొదటి సారిగా కలుసుకున్నారు. సుమారు 40 పూర్వ విద్యార్థులు ఆప్యాయ పలకరింపులతో సరదాగా గడి పారు. బాల్యంలో తల్లిదండ్రులు గురువులైతే విద్యాబోదనతో పాటు సమా జంలో మెలకువలను నేర్పేది ఉపాధ్యాయులని విద్యార్థులు అన్నారు. అనం తరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ పట్టుదలతో చదివి ప్రతి ఒక్కరు నేడు మంచి జీవితాన్ని అనుభవిస్తున్నారని చెప్పారు. మున్ముందు కూడా ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లేశం, శ్రీనివాస్ రెడ్డి, బ్రహ్మం, కనకయ్య, సత్యం,భూపతి, అనురాధ, అరుణ, అరుంధతి,స్వప్న, కార్యక్రమ నిర్వహకులు బాలకృష్ణ, సాధుల్, అనిల్ లతో పాటు పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఐ.ఐ.టి అడ్వాన్స్ -2024 ఫలితాలలో "అల్ఫోర్స్" అద్భుత విజయం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఐ.ఐ.టి అడ్వాన్స్- 2024 ఫలితాలలో అల్ఫోర్స్ విద్యార్థులు వివిద క్యాటగిరీలలో జాతీయస్థాయిలో అద్భుత ర్యాంకులు సాదించారు. యం.హర్షిత్ 64వ ర్యాంకు సాదించగా, జి. శ్రీహాస్ 290, బి. భరద్వాజ్ 396, ఆర్. పునీత్ మనోహర్ 477, సుబోద్ చౌదరి 545, ఎ.శివవరుణ్ 557, పి.రాహుల్ 571, దేవదత్త 751, విశాల్ రెడ్డి 838, డి. రిశ్వంత్ కుమార్ 1029, పి. మనోహర్ 1229, నిహాల్ 1379, ఆదిత్యవర్ధన్ రావు






1523, లహరి 1609, అరుణ్ కుమార్ 1658, బి. అభినవ్ సిదార్ధ రెడ్డి 1851, సత్య అమూల్య 1933 ర్యాంకులు సాదించినారు. 1,000 లోపు 9 మంది విద్యార్థులు,2,000 లోపు 17 మంది విద్యార్థులు,5,000 లోపు 32 మంది విద్యార్థులు ర్యాంకులు సాధించడము విశేషం. ఈ సంధర్భంగా అల్ఫోర్స్" విద్యాసంస్థల చైర్మెన్ డాఎఎ వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ పటిష్ట ప్రణాళికతో విద్యాబోధన, నిరంతర పర్యవేక్షణ, విద్యార్థుల ఆహర్నిష కృషి ఇంతటి ఘనవిజయానికి తోడ్పడ్డాయి. ప్రతి సంవత్సరం అల్ఫోర్స్ అందించిన ఐఐటి కోచింగ్ ద్వారా ప్రతిష్టాత్మక ఐఐటిలలో సీట్లు సాదించే విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని ఈ సందర్బంగా తెలియజేయుచున్నాను. నీట్ ఎప్సట్లలో కూడా మా అల్ఫోర్స్ చిన్నారులు అద్భుతంగా రాణించారాని అన్నారు.ఐఐటి-2024 ఫలితాలలో అద్భుత ర్యాంకులు సాధించిన అల్ఫోర్స్ అణిముత్యాలను, వారి తల్లిదండ్రులను మన:స్ఫూర్తిగా అభినందిస్తున్నాను. ఇంతటి ఘనవిజయానికి తోడ్పడిన మా అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియచేశారు.






## ప్రశాంతంగా గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్ష...

**- కలెక్టర్ అనురాగ్ జయంతి**

**సూర్య సిరిసిల్ల టౌన్**

గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్ష రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా ఆదివారం ప్రశాంతంగా ముగిసింది. అన్ని పరీక్ష కేంద్రాల్లో అభ్యర్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసి బయోమెట్రిక్ విధానంలో అభ్యర్థుల



వివరాలు నమోదు చేసిన తరువాత లోనికి అనుమతించారు.ఈ పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పరిశీలించారు. జిల్లాలోని పరీక్ష కేంద్రాలు ప్రభుత్వ డిగ్రీ కళాశాల అగ్రహారం, సిరిసిల్లలోని జడ్పీ ఉన్నత పాఠశాల గీతా నగర్,శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్,వికాస్ డిగ్రీ కళాశాల, జడ్పీ ఉన్నత పాఠశాల వెంకంపేట్,సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్,శ్రీ కృష్ణ దేవరాయజూనియర్ కాలేజీ,తెలంగాణ మైనార్టి రెసిడెన్షియల్ స్కూల్ వేములవాడ లోని పరీక్ష కేంద్రాలను కలెక్టర్ అనురాగ్ జయంతి,ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్,నోడల్ ఆఫీసర్ పూజారి గౌతమి, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ పరిశీలించారు. జిల్లా వ్యాప్తంగా 15 కేంద్రాలు ఏర్పాటు చేయగా మహిళ అభ్యర్థులు 2034,పురుష అభ్యర్థులు 2,663,ట్రాన్స్ జెండర్స్ 2, 4699 మంది పరీక్ష రాయాల్సి ఉండగా,మహిళ అభ్యర్థులు1,644, పురుష అభ్యర్థులు 2,135, ట్రాన్స్ జెండర్స్ 1 హాజరు కాగా,మొత్తం 3,780 మంది పరీక్ష రాశారు.పోలీసులు పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టారు.ఆర్సీఓ వడ్లూరి శ్రీనివాస్,వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్, డీఎస్పీ నాగేంద్రా చారి, పర్యవేక్షకులు వేణు తదితరులు పాల్గొన్నారు. కుసుమ రామయ్య ఉన్నత పాఠశాల, వికాస్ డిగ్రీ కళాశాల ఏర్పాటుచేసిన గ్రూప్ వన్ ప్రిలిమినరీ పరీక్ష కేంద్రాలకు ఆలస్యంగా వచ్చిన ఆరుగురి అభ్యర్థులను వెనక్కి పంపించారు పరీక్ష సమయానికి గంటన్నర ముందు రావాలని ప్రకటించినప్పటికీ అభ్యర్థులు ఆలస్యంగా పరీక్ష కేంద్రాలకు చేరుకోగా అధికారులు అడ్డుకున్నారు. అభ్యర్థులు ఆవేదనతో వెనుదిరిగారు.



# గాయత్రి బ్యాంక్‌లో YLNS కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ విలీనం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



తెలంగాణ లోని యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరి లక్ష్మి నరసింహ స్వామీ కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు ని జగిత్యాల గాయత్రి కో ఆపరేటవ్ అర్బన్ బ్యాంక్ లో విలీనం చేయడా నికి సమ్మేళన పథకాన్ని భారతీయ రిజర్వ్ బ్యాంక్ ఆమోదించిందని గాయత్రి బ్యాంక్ ప్రధాన కార్యనిర్వహణ అధికారి వనమాల శ్రీనివాస్ తెలి పారు. ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన విలీన అంశాన్ని ప్రకటించారు. జూన్ 10వ తేదీ నుండి బ్యాంకు విలీనం అమల్లోకి వస్తుందని, ఇకనుండి యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి బ్యాంకు ఆరు శాఖలు గాయత్రి బ్యాంకు బ్రాంచీలుగా ప్రజలకు సేవలు అందిస్తాయి అన్నారు. ఈ సందర్భంగా వనమాల శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ విలీనం జూన్ 10వ తేదీ నుండిఅమలులోకి వస్తుందనీ, 6 శాఖలతో 170.74 కోట్ల వ్యాపారం కలిగిన ఇట్టి YLNS బ్యాంక్ సోమవారం నుండి గాయత్రి బ్యాంక్ యందు విలీనం చేస్తున్నాం. ఇకపై YLNS బ్యాంక్ యొక్క 6 బ్రాంచీలు గాయత్రి బ్యాంక్ యొక్క బ్రాంచీలు గా పని చేస్తాయనీ తెలిపారు. 2000 సంవత్సరంల ప్రారంభించబడిన గాయత్రి బ్యాంక్ తెలంగాణ లో మల్టి స్టేట్ బ్యాంక్ గా గత 24 సంవత్సరాలుగా తెలంగాణ అండ్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములలో బ్యాంకింగ్ సేవలందిస్తూ ఉందని తెలిపారు..ప్రస్తుతము 39 బ్రాంచిలతో పని చేస్తున్న గాయత్రి బ్యాంక్ ఇట్టి విలీనంతో 45 బ్రాంచిలకు చేరుతుందని, ఈ సవత్సరంతానికి 60 బ్రాంచీలు చేరుకోవాలని లక్యంగా పెట్టుకున్నామని వెల్లడించారు.వ్యాపార పరంగా చూసినట్లయితే, విలీనం అనంతరం రు: 1635.86 కోట్ల డిపాజిట్స్ రు 1177.82 కోట్ల రుణాల తో రు. 2813.68 కోట్ల వ్యాపారానికి చేరుకున్నాము. అలాగే గాయత్రి బ్యాంక్ 7.49 లక్షల కస్టమర్ బేస్ తో సౌత్ ఇండియా లోనే అగ్ర స్థానంలో ఉండగా ylns బ్యాంక్ 23 వేల ఖాతాదారులను కలిగి ఉండగా విలీనం తో 7.69 లక్షలను కలిగి ఉన్నము.రాబోవు కాలం లో ఒక మిలియన్ కస్టమర్ బేస్ కి చెరవలేనన్న లక్ష్యం తో పని చేస్తున్నాము.2000 వ సంవత్సరములో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో చివరి బ్యాంక్ గా ప్రారంభించబడి 24 వసంతాలలో రెండవ పెద్ద బ్యాంక్ గా అవతరించింది. రాబోవు జూన్ క్వార్టర్ ముగింపు నాటికి మొదటి స్థానంలో కి చేరుకోవడానికి కృషి చేస్తున్నాము.గాయత్రీ బ్యాంక్‌లో, కస్టమర్ సంతృప్తి, ఆవిష్కరణ ,నైతిక బ్యాంకింగ్ పద్ధతులపై బలమైన దృష్టితో, బ్యాంక్ విభిన్న శ్రేణి ఆర్థిక ఉత్పత్తులను సేవలను అందిస్తుంది అని నమ్ముతున్నాము.డిజిటల్‌గా కూడా గాయత్రి బ్యాంక్ ఆధార్ ఎనేబుల్డ్ పేమెంట్ సర్వీసెస్ (AePS), యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్ (UP) వంటి ఉత్పత్తుల పరిచయంతో డిజిటల్ కార్యకలాపాల యొక్క అన్ని రంగాలలో ఒక ఆవిష్కర్తగా ఉద్భవించింది.భద్రతా చర్యలపై 24x7 నిఘాతో బ్యాంకింగ్ లావాదేవీల భద్రత ప్రధాన లక్ష్యంగా పని చేస్తున్నాము.మేము ప్రస్తుతం 432 మంది ఉద్యోగులను కలిగి ఉన్నాము , YLNS బ్యాంక్ నుండి మరో 56 మంది ఉద్యోగులు మా కుటుంబంలో చేర్చబడతారు ,మరో 210 మంది ఉద్యోగులను నియమించవలసిన అవసరం ఉంది కాగా మొత్తం 698 మంది ఉద్యోగులకు చేరుకోనున్నారు.మేము సెంట్రల్ పేమెంట్ సిస్టమ్‌లో ప్రత్యక్ష సభ్యులుగా కూడా మారబోతున్నాము,త్వరలో, షెడ్యూల్డ్ బ్యాంక్‌గా మారడం ద్వారా మేము మరో మైలురాయిని చేరుకుంటాము, దీని కోసం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుండి అనుమతులు రావలసి ఉన్నవి.బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు ,గాయత్రీ బ్యాంక్ బృందం మొత్తం నిబద్ధత ,అంకితభావంతో ప్రజలకు చేరుకోని సేవ చేయడానికి మరింత బాధ్యతను కలిగి ఉందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాము.మా గాయత్రీ బ్యాంక్, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు , స్టాఫ్ మెంబర్‌ల తరపున, విలీనానికి సంబంధించిన స్వచ్ఛంద నిర్ణయం తీసుకున్న YLNS బ్యాంక్ డైరెక్టర్లందరికీ, ,మా వాటాదారులు, కస్టమర్లు, శ్రేయోభిలాషుల కు వనమాల శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు

### టీజేఎఫ్ ఆఫీసర్స్ అసోసియేషన్

## బాసర జోనల్ సెక్రెటరీగా అరుణ్ కుమార్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



తెలంగాణ జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్స్ అసోసియేషన్ బాసర జోనల్ సెక్రటరీగా జగిత్యాలకు చెందిన బి.అరుణ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు అసోసియేషన్ రాష్ట్ర స్థాయి ఎన్నికలు హైదరాబాద్లోని అరణ్య భవన్ లో ఆదివారం జరిగాయి. ఈ సందర్భంగా బాసర జోన్ తెలంగాణ జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్స్ అసోసియేషన్ సెక్రటరీగా జగిత్యాలలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ గా విధులు



నిర్వహిస్తున్న అరుణ్ కుమార్ ను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం అరుణ్ కుమార్ మాట్లాడుతూ విధినిర్వహణలో జూనియర్ ఆఫీసర్స్ ఎదుర్కొంటున్న పలు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారమయ్యేలా తన వంతు బాధ్యత నిర్వహిస్తానని అన్నారు. నూతనంగా జోన్ సెక్రెటరీగా ఎన్నికైన అరుణ్ కుమార్ ను జగిత్యాల ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ప్రణీత్ కౌర్, జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ రవికుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు నవీన్, ఫిరోజ్ , సాయి, రమణారెడ్డి, డివిజన్ కార్యాలయ సిబ్బంది గౌస్ ఖా న్, టి సంతోష్ కుమార్, సాగర్, శ్రీనివాస్, సదానందం, అభినందించారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య ఎండపల్లి**



విద్యార్థి దశలో మరపురాని జ్ఞాపకాలను నెమరు వేసుకునే ఆత్మీయ సమ్మేళనం ఎన్నటికీ మరువలేనిది అని పలువురు పూర్వ విద్యార్థులు అన్నారు. ఎండపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ 2004-2005 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు ఉపాధ్యాయులుశ్రీ బొడ్డు రామస్వామి, జక్కుల వసంత, లక్ష్మీరాజం, శ్రీరాముల బంగారయ్య హాజరయ్యారు, పూర్వ విద్యార్థులంతా ఒకే చోట చేరి ఆత్మీయ పలకరింపులతో యోగక్షేమాలు తెలుసుకుంటూ ఆనందంగా ఉదయం నుంచి సాయంత్రం వరకు సంతోషంగా గడిపారు పాఠశాల పూర్వ విద్యార్థులంతా పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఉత్సాహంగా ఆత్మీయ కలయిక చేసుకుంటూ విద్యార్థులందరూ సంతోషంగా గడిపారు ఈ కార్యక్రమంలో విద్యార్థినీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉమ్మడి రాష్ట్రస్థాయి నాటక పోటీల్లో ప్రదర్శన

**సూర్య హుజురాబాద్**

తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, వరంగల్ జిల్లా రంగస్థల కళాకారుల ఐక్యవేదికల ఆధ్వర్యంలో ఈనెల 9 నుండి జరిగే 15వ ఉమ్మడి రాష్ట్రస్థాయి నాటక పోటీల్లో హుజురాబాద్ కు చెందిన కాకతీయ కళా సమితి నాటక ప్రదర్శనకు అవకాశం లభించినట్లు సమితి అధ్యక్షులు కుడికాల ప్రభాకర్ తెలిపారు. మూడు రోజుల్లో జరిగే నాటక పోటీల్లో తమ సంస్థ రావుల పుల్లాచారి రచించిన వీలునామా నాటకాన్ని ప్రదర్శిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ నాటకానికి డాక్టర్ మల్లేష్ బలాస్ట్ దర్శకత్వం వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

### ఘనంగా1989-90

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**-ఆనందోత్సహాల నడుమ ఒకే చోట కలిసిన విద్యార్థులు**

**సూర్య శంకరపట్నం**



కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల పరిధిలోని తాడికల్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1989-90 సంవత్సరం కు చెందిన పూర్వ విద్యార్థినీ, విద్యార్థులలు నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు.ఆత్మీయ పలకరింపులు, ఆలింగనాల నడుమ చిన్ననాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు.సరిగ్గా 35 సంవత్సరాల తరువాత వారంతా ఒక చోట చేరి చదువుకున్నప్పటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ సంతోషం వ్యక్తం చేశారు.విద్యార్థి దశలో చిలిపి చేష్టలు మరువలేనివని, విద్యా బుద్ధులు నేర్పిన గురువులు శ్యాంసుందర్, రామయ్య, ఐలయ్య, కాళిదాస్ ,జమదగ్ని, ప్రభాకర్, రాజయ్య,సత్యం, తదితరులు ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేశారు. నాటి ఉపాధ్యాయులను శాలువతో ఘనంగా సత్కరించి వారి ఆశీస్సులు స్వీకరించారు. సుమారు 45 మంది పూర్వ విద్యార్థులందరూ ఒకేచోట చేరవడంతో సందడి నెలకొని ముఖాల్లో వెలుగులు నిండాయి. ఇక నుంచి టచ్లో ఉండాలంటూ ఫోన్ నంబర్లు తీసుకోవడంతో పాటు మధుర జ్ఞాపకాలను తమ సెల్ఫోన్లలో బంధించుకున్నారు.

## ఎస్‌టియు ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



స్టేట్ టీచర్స్ యూనియన్ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి 77సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎస్టీయు జిల్లా అధ్యక్షులు మచ్చ శంకర్ స్థానిక ఎస్టీయు భవన్లో ఆ సంఘ పతాక ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షులు ముగ్దుమ్ మొహినోద్దీన్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. నాయకులు మాట్లాడుతూ విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యల పోరాటంలో ఎస్టియు ముందు ఉందన్నారు.స్వాతంత్ర్యానికి పూర్వం నుంచి ఉపాధ్యాయ ఆత్మ గౌరవ ఉద్యమం నుండి మొదలు ఈ నాటి వరకు సమస్యలు పరిష్కరిస్తూ విద్యా రంగ పురోగతికి ఎస్టీయు సంఘం కృషి చేస్తున్నదని అన్నారు. జి.ఓ 317 బాధితులకు వెంటనే న్యాయం చేయాలని, ఉమ్మడి సర్వీసు రూల్స్ సమస్య పరిష్కరించి ఉపాధ్యాయులకు జె.ఎల్ పదోన్నతులు కల్పించాలని , రెగ్యులర్ జిల్లా, మండల విద్యాధికారి పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బైరం హరికిరణ్,జిల్లా అసోసియేట్ అధ్యక్షులు మేకల ప్రవీణ్, పాలెపు శివ రామకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు ఊరడి ప్రభాకర్ ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి ప్యాక్స్ 10 వేల ఆర్థిక సహాయం

**సూర్య చొప్పదండి**



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చొప్పదండి సభ్యుడు బైరగోని ఆనంద్ ఇటీవల మరణించగా అతని కుటుంబ సభ్యులకు సంఘం చైర్మన్ వెల్మ మల్లారెడ్డి సొసైటీ తరపున పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందచేశారు.మండలంలోని భూపాలపట్నం గ్రామానికి చెందిన ఆనంద్ సహకార సంఘ సభ్యులు కాగా అప్పుల బాధతో ఇటీవల మరణించారు.ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ సహకార సంఘం రైతు లకు భరోసాగా ఉంటుందన్నారు.కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు ముద్దం మహేష్ గౌడ్ ,డైరెక్టర్ నాంపల్లి మల్లయ్య, నాయకులు మునిగాల చందు, ఏలేటి తిరుపతిరెడ్డి, కిట్టు గౌడ్ పాల్గొన్నారు.

## కేశపట్నంలో ఘనంగా పోచమ్మ బోనాలు

**సూర్య శంకరపట్నం**



శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామంలో ఆదివారం పోచమ్మ బోనాల వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గౌడ సంఘం ఆధ్వర్యంలో గ్రామంలో మహిళలు బోనాలతో ఊరేగింపు గా వెళ్లి.పోచమ్మ తల్లికి బోనాలు నైవేద్యంగా సమర్పించి పిల్లలు పెద్దలు మొక్కులు చెల్లించుకున్నారు.ఈ వేడుకలలో గౌడ సంఘం నాయకులు,సభ్యులు పాల్గొన్నారు.

## జడ్పీహైస్కూల్ పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**సూర్య చొప్పదండి 2**



చొప్పదండి జడ్పీ హై స్కూల్ బాయ్స్ పూర్వ విద్యార్థులు 1998-99 ఎస్ఎస్సి బ్యాచ్ సిల్వర్ జూబిలీ సెలెబ్రేషన్స్ ఏఎస్ మినీ ఫంక్షన్ హాల్ లో ఆదివారం రోజు మిత్రులందరితో కలిసి ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని వారి మధుర స్మృతులను స్మరించుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం తమకు చదువు చెప్పిన గురువులను పూర్వ విద్యార్థులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ వై. శ్రీను, జి. శ్రీను,స్వామి, నరేష్, సురేష్ లు , నర్సయ్య మిత్రులు పాల్గొన్నారు.

### మున్నూరు కాపు నూతన కార్యవర్గ

## ప్రమాణస్వీకారంలో పాల్గొన్న ప్రభుత్వ విప్

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ నియోజకవర్గం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదివారం జగిత్యాల జిల్లా మున్నూరు కాపు నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం,ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు.

# తెలంగాణ కాషాయ దళపతికి మోదీ పట్టం

- సంజయ్ కు మంత్రి పదవి...కష్టపడే కార్యకర్తకు దక్కిన గౌరవమిది
- బండి సంజయ్ చేసిన పోరాటాలు అసామాన్యం
- ప్రజాసంగ్రామ యాత్రతో కేసీఆర్ సర్కార్ పై అలుపెరగని ఉద్యమాలు
- బండి రాజకీయ జీవిత ప్రస్థానమంతా ఒడిదుడుకులే
- మూడుసార్లు ఎమ్మెల్యేగా ఓటమి
- మైనారిటీలు గంప గుత్తగా ఓట్లేసి ఎమ్మెల్యే ఎన్నికల్లో ఓడించినా వీడని హిందుత్వ వాదం
- నమ్మిన సిద్ధాంతం కోసం ఎందాకైనా తెగించే మనస్తత్వం సంజయ్ సొంతం
- కార్యకర్తలు పిలిస్తే పలికే వ్యక్తి బండి సంజయ్
- కేంద్ర మంత్రి పదవి దక్కడం పట్ల సర్వత్రా హర్షాతిరేకాలు
- కార్యకర్తల్లో ఉప్పొంగుతున్న సంతోషాలు



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ కేంద్ర మంత్రి పదవి దక్కడంపట్ల తెలంగాణలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా బండి సంజయ్ ను తెలంగాణ కాషాయ దళపతిగా పిలుచుకునే బీజేపీ కార్యకర్తల ఆనందానికి అవధుల్లేకుండాపోయాయి. సామాన్య కార్యకర్తకు దక్కిన గౌరవంగా వారు భావిస్తున్నారు. పార్టీలో కార్యకర్తగా చేరింది మొదలు ఏ పదవిలో ఉన్నా... నిరంతరం ప్రజల పక్షాన నిరంతరం పోరాటాలు చేయడమే లక్ష్యంగా పనిచేసిన బండి సంజయ్ కు అమాత్య పదవి లభించడం, కేంద్ర ప్రభుత్వంలో భాగస్వామి కావడం విశేషం. సంజయ్ కు కేంద్ర మంత్రి పదవి లభించడంపట్ల కరీంనగర్ పార్లమెంట్ ప్రజల్లో సంతోషాలు వెల్లివిరుస్తున్నాయి. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేసిన సమయంలో పట్టణాలకే పరిమితమైన బీజేపీని మారుమూల పల్లెల్లోకి విస్తరింపజేయడంలో బండి సంజయ్ చేసిన కృషిని ఈ సందర్భంగా గుర్తు చేసుకుంటున్నారు. ప్రజాసంగ్రామ యాత్రతో 16 వందల కిలోమీటర్లకుపైగా పాదయాత్ర చేసి కష్టాల్లో ఉన్న ప్రజలకు అండగా నిలిచారని, కేసీఆర్ పాలన అంతానికి బండి సంజయ్ పాదయాత్రతోనే అడుగులు పడ్డాయని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. ఆనాడు గొంతెత్తి ప్రశ్నించడానికే వీల్లేకుండా నిరసనలపై ఉక్కుపాదం మోపిన కేసీఆర్ సర్కార్ పై ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ ఉద్యమాలు చేసేందుకు వెనుకాడిన సమయంలో..... బీజేపీ రాష్ట్ర రథసారథిగా కార్యకర్తలందరినీ ఏకోన్ముఖులను చేసి రైతుల, నిరుద్యోగుల, ఉద్యోగుల, మహిళల సమస్యలతోపాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ, అగ్రవర్ణ పేదలు ఎదుర్కొంటున్న కష్టాలపై అడుగడుగున పోరాటాలు చేసి బీజేపీని ఇంటింటికీ పరిచయం చేసిన ఘనత బండి సంజయ్ దే. గత ఐదేళ్లపాటు కుటుంబానికి దూరమై బండి సంజయ్ చేసిన పోరాటాలు అన్నీ ఇన్నీ కావు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం, కార్యకర్తల కోసం ఎందాకైనా తెగించే మనస్తత్వం బండి సంజయ్ సొంతం. నిరంతరం ప్రజల్లో ఉండటం... నిత్యం కార్యకర్తలతో కలిసి నడవడం బండి సంజయ్ ప్రత్యేకత. ఎంపీగా ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడుతూ లాఠీఛార్జీలు, కేసులు, అరెస్టులకు లెక్క చేయని చరిత్ర సంజయ్ దే. రైతులకు భరోసా ఇచ్చేందుకు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో వడ్ల కొనుగోలు కేంద్రాల వద్దకు వెళుతుంటే నాటి అధికార పార్టీ మూకలు రాళ్ళ దాడికి తెగబడినా వెనుకంజ వేయకుండా ధీటుగా ఎదుర్కొని రైతులకు అండగా నిలిచిన ధీశాలి సంజయ్ రైతుల పక్షాన అనేక దీక్షలు చేపట్టారు. నిరుద్యోగ మార్చ్ పేరుతో జిల్లాల వారీగా నిరసన కార్యక్రమాలతో నిరుద్యోగుల పక్షాన పోరాడారు. బండి సంజయ్ పోరాటాలతో బెంబేలెత్తిన నాటి కేసీఆర్ సర్కార్ టెన్త్ హిందీ పేపర్ లీకేజీ కేసులో అర్ధరాత్రి పోలీసులను ఇంటికి పంపి అక్రమంగా అరెస్ట్ చేసినా వెనుకంజ వేయకుండా ఉద్యమించి కాషాయ పార్టీ పోరాట పటిమను చాటి చెప్పారు. 317 జీవోను సవరించాలని ఉద్యోగుల పక్షాన పోరాడి సర్కార్ ను గడగడలాడించిన ఘనత కూడా సంజయ్ దే. సంజయ్ ధాటికి తట్టుకోలేని నాటి బీఆర్ ఎస్ పాలకులు కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయంలో దీక్ష చేస్తుండగా పోలీసులను పంపి గ్యాస్ కట్టర్లతో ఆఫీస్ గేట్లను ధ్వంసం చేయించి బండి సంజయ్ ను అరెస్ట్ చేసి భవిష్యత్తులో దీక్షలు చేయకుండా బీజేపీని కట్టడి చేయాలని చూశారు. అయినా వెరవని సంజయ్ కేసీఆర్ సర్కార్ పై అలుపెరగని పోరాటాలు చేసి నాటి ప్రభుత్వ పతనంలో అత్యంత చురుకైన పాత్ర పోషించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న జాతీయ పార్టీ ఎంపీగా కొనసాగుతూ ప్రజా సమస్యలపై పోరాడి రెండు సార్లు జైలుకు వెళ్లిన ఘనత కూడా బండి సంజయ్ దే. ప్రజల కోసం, కార్యకర్తల కోసం కొట్లాడి భారతదేశంలోనే అత్యధిక కేసులు ఎదుర్కొంటున్న ఎంపీ కూడా బండి సంజయ్ మాత్రమే కావడం గమనార్హం. అట్లాంటి వ్యక్తికి మోడీ కేబినెట్ లో చోటు దక్కడంతో కార్యకర్తల భావోద్వేగంతో ఉప్పొంగిపోతున్నారు. నిజానికి బండి సంజయ్ రాజకీయ జీవిత ప్రస్థానాన్ని పరిశీలిస్తే... ఆయన రాజకీయ జీవితమంతా ఆటుపోట్లమయమే. కరీంనగర్ లో మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన బండి సంజయ్ సామాన్య బీజేపీ కార్యకర్తగా ప్రస్తానాన్ని ప్రారంభించి అంచెలంచెలుగా ఎదిగారు. రెండు సార్లు కార్పొరేటర్ గా గెలిచిన బండి సంజయ్ మూడుసార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయారు. కరీంనగర్ పట్టణంలో ముస్లిం ప్రజలు నివసించే ప్రాంతంలో గంప గుత్తగా బండి సంజయ్ కు వ్యతిరేకంగా ఓట్లు వేస్తున్నప్పటికీ ఆయన ఏనాడూ హిందుత్వ భావజాలాన్ని వీడలేదు. బీజేపీ హిందుత్వ భావజాలాన్ని నరనరాన పుణికిపుచ్చుకున్న బండి సంజయ్ ఓట్ల కోసం, పదవుల కోసం, రాజకీయ ప్రయోజనాల కోసం తను నమ్మిన సిద్ధాంతాన్ని ఏనాడూ పక్కన పెట్టలేదు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా, మరెన్ని అవమానాలు ఎదురైనా అధిగమిస్తూ ముందుకు సాగారు. అందుకే బీజేపీలో కార్యకర్తలందరికీ బండి సంజయ్ 'హిందుత్వ ఐకాన్' గా మారారు. 2019లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో 89 వేలకుపైగా ఓట్ల మెజారిటీతో ఎంపీగా గెలిచారు. ఆ తరువాత బీజేపీ రాష్ట్ర పగ్గాలు చేపట్టిన బండి సంజయ్ రాష్ట్రమంతా సుడిగాలి పర్యటనలు చేస్తూ ప్రజా సమస్యలపై అలుపెరగని ఉద్యమాలు చేస్తూ బీజేపీపీ రాష్ట్రవ్యాప్తంగా బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు బండి సంజయ్ ను అనూహ్యంగా రాష్ట్ర అధ్యక్ష బాధ్యతల నుండి తప్పించడం రాష్ట్రంలో పెను సంచలనమైంది. ముఖ్యంగా కార్యకర్తలు తీవ్ర నిరాశకు గురయ్యారు. బండి సంజయ్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్నంత కాలం రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్ష పార్టీగా మారి, బీఆర్ఎస్ కు బీజేపీయే ప్రత్యామ్నాయం అనే స్థాయికి తీసుకెళ్లారు. కానీ బండి సంజయ్ ను అధ్యక్ష బాధ్యతల నుండి తప్పించిన ఫలితంగా అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఆశించిన స్థాయిలో సీట్లను సాధించలేకపోయిందని సొంత పార్టీ నేతలే బాహాటంగా వ్యాఖ్యానించారంటే సంజయ్ పని తీరు ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవాలి. రాష్ట్ర అధ్యక్ష పదవి నుండి తప్పించాక జాతీయ ప్రధాన కార్యదర్శి వంటి ఉన్నత పదవిని బండి సంజయ్ కు కట్టబెట్టినప్పటికీ కార్యకర్తల్లో అసంత్రప్తి తగ్గలేదు. అందుకే బండి సంజయ్ కు కేంద్ర మంత్రి పదవి దక్కగానే బీజేపీలో కష్టపడే కార్యకర్తలంతా తమకు దక్కిన గౌరవంగా భావిస్తున్నారు. సంబురాలు చేసుకుంటున్నారు. నిరంతరం ప్రజల కోసం తపించే బండి సంజయ్ కు కేంద్రంలో ఏ శాఖ అప్పగించినా... ఆ శాఖను సమర్ధవంతంగా నిర్వర్తించడంతోపాటు ఆ శాఖ ద్వారా ప్రజలకు ముఖ్యంగా పేద, మధ్య తరగతి ప్రజలకు మేలు చేసేలా పనిచేస్తారనడంలో ఎలాంటి సందేహం లేదని ఆ పార్టీ శ్రేణులు చెబుతున్నాయి. ముఖ్యంగా తనను ఈ స్థాయికి తీసుకెళ్లిన కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజల అభివ్రుద్ధిపై ప్రత్యేకంగా ద్రుష్టిసారిస్తారనే నమ్మకం తమకుందనే అభిప్రాయాన్ని స్థానిక ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.



## చందుర్తిలో తేనెటీగల బెడద

**సూర్య చందుర్తి**

చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక రాజీవ్ గాంధీ బస్టాండ్ సమీపంలో గల జనతా గ్యారేజ్ భారత్ పెట్రోల్ బంక్ వద్ద ఉన్న చెట్టుకు ఉన్న తేనెటీగలు అటువైపు వెళ్లే వాహనదారులపై అలాగే ప్రజలపై దాడి చేస్తూ గాయపరుస్తున్నాయని సమీప దుకాణదారులు అంటున్నారు ఆదివారం రోజున అటువైపు వెళ్లిన వ్యక్తిపై తేనెటీగలు దాడి చేయగా ఎట్టకేలకు వాటినుండి తప్పించుకొని పారిపోయి తేనెటీగల ప్రమాదం నుండి బయటపడినాడు ఇప్పటికైనా గమనించి ప్రజలు వాహనదారులు అటువైపు వెళ్ళకుండా పక్కనుండి వెళ్లాలని సమీప వాళ్లు సూచించారు గ్రామపంచాయతీ అధికారులు చర్య తీసుకుని వాటిని తొలగించి వాటి బెడద లేకుండా చేయాలని ప్రజలు భావిస్తున్నారు



## బండిసంజయ్‌కి కేంద్ర మంత్రి పదవి... బిజెపి శ్రేణుల సంబరాలు....

**సూర్య గంభీరావుపేట**

బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కి కేంద్ర మంత్రి పదవి దక్కడం పట్ల గంభీరావుపేట మండల భారతీయజనతా పార్టీ మండల అధ్యక్షుడు గంట అశోక్ ఆధ్వర్యంలో నాయకులతో కలిసి సంబరాలు జరుపుకున్నారు. బండి సంజయ్ ను తెలంగాణ కాషాయ దళపతిగా పిలుచుకునే బిజెపి కార్యకర్తలు ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. సామాన్య కార్యకర్తకు దక్కిన గౌరవంగా వారు భావిస్తున్నారు. బిజెపి పార్టీలో కార్యకర్తగా చేరింది మొదలు ఏ పదవిలో ఉన్న నిరంతరం ప్రజల పక్షాన పోరాటాలు చేయడమే లక్ష్యంగా పనిచేసిన బండి సంజయ్ మంత్రి పదవి లభించటం పట్ల బీజేపీ శ్రేణుల్లో సంతోషాలు వెల్లి విరుస్తున్నాయి. కరీంనగర్ నుంచి బండి సంజయ్ మొదటిసారి కేంద్ర మంత్రివర్గంలో అడుగుపెట్టనున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధులు దేవసాని కృష్ణ, ప్రసాద్ రెడ్డి నాయకులు పత్తి స్వామి, కోడె రమేష్ లక్ష్మణ్ సత్యనారాయణ సర్వోత్తం స్వామి లతో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళ ప్రాణాలను కాపాడిన ఫైర్ సిబ్బంది

- అభినందనలు తెలిపిన పట్టణ..స్థానిక ప్రజలు

**సూర్య, వేములవాడ టౌన్**



రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ పట్టణంలోని బద్ది పోచమ్మ ఆలయ సమీ పంలో ప్రమాదవశాత్తు కూర రాజమణి అనే మహిళ (45) చేద బావిలో జారి పడింది. స్థానికులు ఫైర్ సిబ్బందికి సమాచారం అందించడంతో హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్న సిబ్బంది సదరు మహిళను రిస్క్ చేసి ప్రాణాలతో కాపాడి బయటకు తీశారు. అనంతరం మహిళను 108 వాహనంలో స్థానిక ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందిన వెంటనే హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది చాకచక్యంగా వ్యవహరించి మహిళ ప్రాణాలను కాపాడినందుకు స్థానికులు, పట్టణ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది లీడింగ్ ఫైర్ మ్యాన్ మునీంద్ర చారి, ఫైర్ మ్యాన్ మారం రాజేశ్వర్, జీవన్ రెడ్డి, యాదగిరి (డిఓపి) ఉన్నారు.

## నేడు ఎమ్మెల్యే "కవ్వంపల్లి" జన్మదిన వేడుకలకు తరలిరండి.

**సూర్య ఇల్లంతకుంట.**

నేడు సోమవారం మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ 58 వ జన్మదిన వేడుకలకు తిమ్మాపూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి తరలిరావాలని ఎంపిపి వుట్కూరి వెంకటరమణారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూంపల్లి రాఘవరెడ్డి లు వేర్వేరుగా ఆదివారం ప్రకటనలో పిలుపునిచ్చారు. ఉదయం 10.30 గంటలకు జన్మదిన కేక్ ను ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కట్ చేయడంతో ఈ వేడుకలు ప్రారంభమావుతాయన్నారు.పార్టీ ప్రజాప్రతినిధులు, గ్రామశాఖ అధ్యక్షులు, బూత్,క్లష్టర్ ఇంచార్జీలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలంతా అధిక సంఖ్యలోపాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

